# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 31, జనవరి 2024 | 16 పేజీలు




## వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- మంత్రి కోమటిరెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం : ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్
- వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు త్రాగునీటి సరఫరా పైన దృష్టి సారించాలి : బుర్రి శ్రీనివాస్‌రెడ్డి




16లో...



- ఎన్నికల నేపథ్యంలో బదిలీలకు కసరత్తు
- నోటిఫికేషన్ జారీ లోపే బదిలీలు చేసే అవకాశం

## ఉద్యోగుల బదిలీలకు

# జాబితాలు రెడీ!

వివరాలు 2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికలు సమీపిస్తున్నాయంటే బదిలీలు నిర్వహించడం సర్వసాధారణం. మూడు, నాలుగు సంవత్సరాలు ఒకే చోట పనిచేసే వారిని ఎన్నికలు జరిగే ముందు బదిలీ చేయడం జరుగుతుంది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికారులు బదిలీల ప్రక్రియను నిర్వహిస్తుంటారు. ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న అధికారులను ఎన్నికల ముందు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బదిలీ చేస్తారు. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరులో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఈలోపే ఉద్యోగుల బదిలీలు చేసేందుకు కసరత్తు ప్రారంభమైంది. ఆయా జిల్లాల స్థాయిలో అధికారులు జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. స్వంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న వారి జాబితాలను కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిద్ధం చేస్తున్నారు.




## పోలీస్‌శాఖలో బదిలీలకు

# రంగంసిద్ధం

- కోదాడ సబ్‌డివిజన్‌లో బదిలీలు
- అందరా.....కొందరేనా....?
- జాబితాలో ఉన్న పేర్లు ఎవరివో....
- రేపో...మాపో...వెలువడే డివోపై ఉత్కంఠ

**గరిడేపల్లి, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా కోదాడ సబ్‌డివిజన్ పరిధిలో పోలీస్‌శాఖ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. రెండు రోజుల క్రితం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో పలువురు పోలీసు అధికారులు బదిలీ అయిన విషయం విదితమే. రెండు రోజుల్లో ఈమేరకు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. బదిలీలు తప్పవని తెలిసిన అధికారులు తమ బదిలీను నిలుపుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్నికల ముందు బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పోస్టింగ్‌లు పొందిన అధికారులకు బదిలీ తప్పదని సమాచారం.

2వ పేజీలో...

- మున్సిపాల్టీ, మసీద్ కమిటికి మధ్య స్థల వివాదం
- ప్రయాణీకులకు కనీస సౌకర్యం కరువు
- ప్రైవేట్ ఆటోల అడ్డాగా పాత బస్టాండ్

## సమస్యల్లో హుజూర్‌నగర్

# పాత బస్టాండ్



**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త**

పాత తాలుకా రెవిన్యూ డివిజన్‌కేంద్రంగా ఉన్న హుజూర్‌నగర్‌లో పాత బస్టాండ్ సమస్యల స్టాండ్‌గా మారింది. బస్టాండ్‌లో కనీస వసతులులేక ప్రయాణీకులు నా నా అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని నడిబొడ్డులో నిజాం కాలంనాటి ఈ బస్టాండ్‌లో వసతులలేమితో అల్లాడుతుంది. హుజూర్‌నగర్‌లో నూతన బస్టాండ్‌ను కోదాడ రోడ్డులో నిర్మించిన నిత్యం వేలాది మంది ప్రయాణీకులు ఈ బస్టాండ్ ద్వారానే హైద్రాబాద్, ఖమ్మం, వరంగల్, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నల్ల గొండ, సూర్యాపేట వంటి పట్టణాలకు ప్రయాణిస్తుంటారు.

2వ పేజీలో...



16 లో..

## 14 మందికి

# జీవిత ఖైదీ

మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో హత్య చేసిన వ్యక్తులకు జీవిత ఖైదీ

# ఉద్యోగుల బదిలీలకు జాబితాలు రెడీ!

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సైతం విడుదల చేసిన నేపథ్యంలో బదిలీలు చేసే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో పలు ఆరోపణలు, పిర్యాధులు ఎదుర్కొన్న అధికారులు, జూన్‌లోగా పదవీ విరమణ చేయనున్న అధికారులతో పాటు పలువురి జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఆయా జిల్లాల్లో ఎంత మంది బదిలీలకు అర్హులవుతారో తేలుస్తున్నారు. మూడేళ్లుగా కీలక పోస్టుల్లో విధులను నిర్వహిస్తున్న అధికారుల జాబితాలను సైతం రూపొందిస్తున్నారు. వ్యవసాయ శాఖలో డిఎవో, పంచాయతీరాజ్‌శాఖలో డిఆర్‌డివో, రెవిన్యూ శాఖలో ఆర్‌డీవోలు, జిల్లా పరిషత్ సీఈవోలు, స్కూల్ ఎడ్యుకేషన్‌లో డీఈవోలు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు డిఆర్‌డిఎలో ఈజీఎస్ ఏపిడి, స్టేట ఆడిట్ డిపార్టుమెంట్‌లో జిల్లా ఆడిట్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, మైన్స్ అండ్ జియాలనజిలో జిల్లా అధికారి, ప్లానింగ్ డిపార్టుమెంట్‌లో జిల్లా ప్లానింగ్ అధికారి, ఆర్‌అండ్‌బిలో ఈఈ, డీఈలు, ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్‌లో డీఎస్‌సిడివో, జిల్లా స్పోర్ట్స్ అధికారి తదితర అధికారులను బదిలీ చేసేందుకు జాబితాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. ముందుగా మూడేళ్లు ఒకే చోట పనిచేసే సర్వీస్ కాలాన్ని పరిగణనలోకి తీసుకోవడంతో పాటు స్వంత జిల్లాల్లో పనిచేస్తున్న వారికి స్థాన చలనం కలిగించనున్నారు. స్వంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారుల జాబితాలను సైతం సిద్ధం చేశారు. ఈజీఎస్ ఏపిడి, హార్టికల్చర్, సెరికల్చర్ విభాగాల్లో జిలాల హార్టికల్చర్ అధికారి, జిల్లా సంక్షేమ విభాగంలో డిడబ్ల్యువో, జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖలో డిఆర్‌డివోలు తదితరులు ఉన్నారు. జూన్ మాసంలో పదవీ విరమణ చేయనున్న వారిని బదిలీల నుండి మినహాయించునున్నారు. గతంలో ఎన్నికల విధుల్లో ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులకు విధులు అప్పగించకుండా చర్యలు తీసుకుంటున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను వెనక్కి పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఫిబ్రవరి 15లోపు బదిలీలు చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గ్రామపంచాయితీల సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగియనుంది. ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ అధికారులనే నియమించేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్‌లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. గెజిటెడ్ అధికారులనే ప్రత్యేక అధికారులుగా నియమించడానికి ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించింది. మండల పరిషత్ అధికారులు, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వ్యవసాయశాఖ అధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, తహసీల్దార్లు, గెజిటెడ్ హెడ్మాష్టర్లు, పంచాయితీరాజ్ శాఖ సహాయ ఇంజనీర్లు తదితరులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. కొరత ఉన్నచోట రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్‌లో పనిచేసే సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, హెడ్మాష్టర్లు, స్కూల్ అసిస్టెంట్లను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పేర్లను పరిగణనలోకి తీసుకోవడం లేదు. టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులను ప్రత్యేక అధికారులుగా నియమించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. నేడు ప్రత్యేక అధికారులకు ఆర్డర్లు జారీ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీ హడావిడి ప్రారంభమైంది. అంతే కాకుండా ప్రత్యేక అధికారుల పరిపాలన అమలులోకి రానుంది.

# పోలీస్‌శాఖలో బదిలీలకు రంగం సిద్ధం ..?

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతో బదిలీల ప్రక్రియకు తెరలేచినట్లయ్యింది. మొదట్లో పోలీస్‌శాఖలో కోదాడు సబ్‌డివిజన్ పరిధిలో బదిలీలు ఉండవనే ప్రచారం జరిగింది. ఇటీవల సబ్‌డివిజన్ పరిధిలోని కొంతమంది అధికారులు బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులకు,ప్రజాప్రతినిధులకు అనుకూలంగా ఉండటాన్ని కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు తట్టుకోలేక విషయాన్ని జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మంత్రి ఉత్తమ్ పోలీస్‌శాఖలో అధికారుల బదిలీలపై అంతగా ఆసక్తి కనపర్చకపోవడంతో ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు నిరుత్సాహానికి గురినట్లు పలువురు నాయకుల మధ్య గుసగుసలు తలెత్తాయి. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో రెండురోజుల క్రితం పలువురు అధికారులు బదిలీలు కావటంతో కోదాడు సబ్‌డివిజన్‌లో కూడా బదిలీలు ఉంటాయనే ప్రచారం జరుగుతుంది. ఎన్నికల ముందు అధికారపార్టీ అండతో కొంతమంది అధికారులు వచ్చినట్లు ముద్ర పడటంతో బదిలీల పర్వం ఖా యమని తెలుస్తుంది. అయితే బదిలీల జాబితాలో ఎవరెవరి పేర్లు ఉన్నాయోనని పోలీసు అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఉద్యోగులకు బదిలీ సాదారణమైనప్పటికి అధికారం మారితే ప్రత్యేక బదిలీలు తప్పటంలేదు.కోదడు సబ్‌డివిజన్ పరిధిలో అన్ని స్థాయి అధికారులు బదిలీ అవుతారా.....? లేక కొంతమంది మాత్రమే బదిలీ అవుతారా అనేదానిపై పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతుంది. తమ బదిలీని అపుకునేందుకు కొంతమంది అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఎంతమేరకు ఫలించనున్నాయో అని పోలీసుశాఖలో చర్చించుకుంటున్నారు. కోదాడు సబ్‌డివిజన్ పరిధిలో 4 సర్కిల్స్ ఉన్నాయి. కోదాడు టౌన్ కింద టౌన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లు, కోదాడు రూరల్ పరధిలో కోదాడు రూరల్,మేళ్లచెర్వు, చింతలపాలెం, చిలుకూరు, అనంతగిరి ఉండగా, మునగాల సర్కిల్ పరిధిలో మునగాల,నడిగూడెం,మోతె పోలీస్‌స్టేషన్‌లు ఉన్నాయి.హుజుర్‌నగర్ సర్కిల్ పరిధిలో హుజుర్‌నగర్, మఠం పల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు పోలీస్‌స్టేషన్‌లు ఉన్నాయి. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా లాంగ్ స్టాండింగ్ పేరుతో నడిగూడెం, కోదాడు రూరల్ ఎస్‌ఐలు బదిలి అయిన విషయం విదితమే. ఇక సబ్‌డివిజన్ పరిధిలో మిగిలిన పోలీస్‌స్టేషన్‌లలో బదిలీలు జరగే అవకాశం ఉంది. ఈబదిలీలు కొన్ని స్టేషన్‌లకే పరిమితముతాయా...లేక అన్ని పోలీసుస్టేషన్‌లలో బదిలీలు జరుగుతాయా అనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రేపో మాపో వెలువడే డివోతో ఈ బదిలీల చర్చకు తెరపడనుంది.

# సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన : ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, జనవరి 30,ప్రభాతవార్త:** సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, యాదవ సంఘం భవనాలను ప్రారంభించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కను నాటారు. అలాగే వట్టిమర్తి గ్రామంలో రూ. 15లక్షలతో నిర్మించనున్న మురుగు కాల్వల నిర్మాణ పనులకు, వనిపాకల గ్రామంలో రూ. 5లక్షలు, వెంబావి గ్రామంలో రూ.10లక్షలు, తాళ్ళవెల్లెంల గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, బోయగుబ్బ, మొగిలిదోరి గ్రామాల్లో రూ. 10లక్షల వ్యయంతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం నేటితో ముగుస్తున్న నేపథ్యంలో వట్టిమర్తి గ్రామ సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైందని, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి , ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సర్పంచులు బుర్రి రవీందర్‌రెడ్డి,మేడి లింగమ్మ, నర్సింహ్మా, అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్‌రెడ్డి, కంచర్ల సునీత వెంకట్‌రెడ్డి, అంతటి వెంకటేష్‌గౌడ్, దేశబోయిన మల్లమ్మ, పాపయ్య, ఎంపిటిసి సభ్యులు ఏళ్ళ ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య, ఉపసర్పంచులు సాగర్ల నరేష్, నకిరేకంటి పూర్ణిమ కృష్ణయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, నాయకులు పోకల దేవదాసు, బోయపల్లి వెంకన్న, రుద్రారపు శ్రీను, బాజ బాజ నర్సింహ్మా, లక్క కృష్ణయ్య, అంతటి గణేష్, బట్టు అయిలేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల్లో హుజూర్‌నగర్ పాత బస్టాండ్




మొదటి పేజీ తరువాయి

ఇంత మంది ప్రయాణీకులు వచ్చిపోయే ఈ బస్టాండ్‌లో ప్రయాణీకులకు కావలసిన కనీస సౌకర్యాలు మాత్రం మచ్చుకు కూడా కనిపించవు. ముఖ్యంగా బస్టాండ్‌లో సరైన ప్రయాణీకుల విశ్రాంతి ప్రాంగణం, మంచినీటి వసతి లేకుండా పోయాయి. వచ్చిపోయే బస్‌లలో కేవలం రెండు బస్సులు మాత్రమే నిలిచే విధంగా బస్టాండ్ ప్రాంతం పూర్తిగా ఆక్రమణలకు గురై ప్రయాణీకులకు నిలుచునేందుకు సైతం కనీస జాగా లేకుండా పోయింది.

**మున్సిపాల్టీకి, మసీద్‌కు మద్య స్థల వివాదం.....**

ఈ బస్టాండ్ స్థలం విషయంలో గతంలో గ్రామపంచాయితీగా ఉన్న ప్రస్తుతం మున్సిపాల్టీకి, మసీద్ కమిటికి మద్య దాదాపుగా 40 సంవత్సరాలనుంచి వివాదం కోర్టులలో ఉంది. దీనివల్ల ఆర్టీసి అధికారులు, మున్సిపాల్టీవారు సైతం ఈ బస్టాండ్ అభివృద్ధిని పటి ్టంచుకోవడం మానేశారు. దీంతో ఇక్కడ అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక ్కడే చందంగా మారింది. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణీకుల ప్రాంగణంను కొంతమంది కబ్జా చేసి వేలరూపాయలు అక్రమంగా అరి ్జస్తున్నారు. బస్టాండ్ అన్ని వైపులా ఉన్న ఈ డబ్బాకొట్లలో పాన్‌షాపులు, టివి రిపేర్‌షాప్‌లు, సెల్‌ఫోన్, గడియారం, హోటళ్లు, పండ్లషాపులు, చేపల దుకాణాలు, మంగలిషాపులు వంటివి నడుపుకుంటూ కొంతమంది ఆక్రమణదారులు యధేచ ్ఛగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ మున్సిపాల్టీకి ఎలాంటి పన్నులు చెల్లించకుండా ఎలాంటి అభివృద్ధి పనులుచేపట్టకుండా అడ్డుకుంటూ తమ వ్యాపారాలను మాత్రం ఇష్టం వచ్చినట్లుగా చేసుకుం టుండటంతోపాటు ఈ స్థలాలను కబ్జా చేసుకొని చేసే వ్యాపారాలతోపాటు వాటిని బహిరంగంగా లక్షల రూపాయలకు అమ్ముకుంటూ అ క్రమ సొమ్మును సంపాదిస్తున్నారు. రాజులసొమ్ము రాళ్లపాలు, ప్రభుత్వ బస్టాండ్ స్థలం అక్రమార్కులపాలుగా ఈ బస్టాండ్ మారడంతో దాని రూపురేఖలు పూర్తిగా మారిపోయి వర్షంవస్తే ఆ వర్షపు నీళ్ల వెళ్లే డ్రైనేజీలు లేక పూర్తిగా బురదమయంగా మారుతుంది. ఎండవస్తే దుమ్ము ధూళితో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఉన్నాయి.

**ప్రయాణీకులకు కనీస సౌకర్యం కరువు....**

ఎన్నో వేలమంది నిత్యం ప్రయాణించే ఈ బస్టాండ్‌లో ప్రయాణీకులకు కావలసిన మంచినీటి సౌకర్యం, విశ్రాంతి ప్రాంగణం లేకపోవడంతో ప్రయాణీకులు అనేక వెతలు పడుతున్నారు. అంతేగాకుండా చిన్న పిల్లలు, వృద్దులు బస్సుల కోసం వేచిచూసే సందర్భంలో కూర్చోవడానికి కావలసిన వసతులులేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ బస్టాండ్‌లో గతంలో ఉన్న కంట్రోలర్ గది, విశ్రాంతిప్రాంగణం కొంతమంది బడానేతలు కబ్జా చేసుకొని వాటిని వేలరూపాయలకు కిరాయిలకు ఇచ్చి డబ్బులు అక్రమంగా సంపాదిస్తున్నా కోర్టు వివాదం కారణంగా ఎవరు ఏమి చేయలేకపోతున్నారు.

**ప్రైవేట్ ఆటోల అడ్డాగా పాత బస్టాండ్...**

బస్టాండ్ అన్ని వైపులా డబ్బా కొట్లతో నిండి బస్సులు వచ్చిపోయే దారిసైతం ఇరువైపులా కబ్జా చేయడంతోపాటు ఈ బస్టాండ్‌లో కొన్ని వందల ప్రైవేట్ ఆటోలు నడుపుతున్న కొంతమంది ఆటో అడ్డాగా మార్చుకొని రాత్రివేళల్లో మద్యం తాగడంతోపాటు కొన్ని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శలు వినవస్తున్నాయి. రాష్ట్రంలో ఎక ్కడా లేనివిధంగా పాత బస్టాండ్‌లో ఆటో డ్రైవర్ల ఇష్టారాజ్యంగా వాహనాలు నిలుపుకొని ఆర్టీసి బస్సులలో ప్రయాణీకులు ఎక్కకుండా చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇటీవల హుజూర్‌నగర్ సమీపంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉన్న ఎర్రవరం వెళ్లేందుకు ఆర్టీసి బస్సులకన్నా ఆటోలే రోజుకు వందలు రావడం పోవడం చేస్తూ ఆర్టీసికి లక్షల్లో ఆదాయానికి గండికొట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికీ సమీపంలోని వివిధ గ్రామాలకు, పట్టణాలకు బస్టాండ్ కేంద్రంగా ఉన్న ఆటోల యాజమానులే ఆటోలు నడుపుతున్న ఆర్టీసి అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్టాండ్‌ను ప్రయాణీకులకు అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని పార్టీల నేతలతో మాట్లాడి స్థల వివాదాన్ని పరిష్కరించి బస్టాండ్‌ను పునరుద్దరించాలని పలువురు కోరుతున్నారు.

## నూతన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన నవీన్‌కుమార్



బీబీనగర్, జనవరి 30 ప్రభాతవార్త

బిజెవైఎం రాష్ట్ర నూతన అధ్యక్షునిగా నియమితులైన సెవెళ్ల మహేందర్‌ను మంగళవారం బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

## సైన్స్‌పెయిర్‌లో అవార్డులు సొంతం చేసుకున్న మక్త అనంతారం యుపిఎస్ పాఠశాల

బీబీనగర్, జనవరి 30 ప్రభాతవార్త



జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ 2024 వర్చువల్ పద్దతిలో నిర్వహించగా మండలంలోని మక్త అనంతారం యుపిఎస్ పాఠశాలకు రెండు అవార్డులు గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా॥ఎస్‌వి.రామరాజు తెలిపారు. అదే విధంగా టీచర్ ఎగ్జిట్ కింద డా॥ఎస్వీ.రామరాజుకు తృతీయ బహుమతి పొందినట్లు తెలిపారు. స్టూడెంట్ ఎక్స్‌ప్రిక్ట్ కింద ఆరో తరగతికి చెందిన విద్యార్థికి తృతీయ బహుమతి వరించింది. ఇటీవల గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామరాజు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును స్వీకరించారు. మక్త అనంతారంకు అవార్డులు రావడం పట్ల ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, సర్పంచు లావణ్య శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఇంటర్న్‌ల కోసం బిఎల్ఎస్ వర్క్‌షాప్

బీబీనగర్, జనవరి 30 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ లో 2019 బ్యాచ్ మెడికల్ ఇంటర్న్‌ల కోసం బేసిక్ లైఫ్ సపోర్ట్ వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛత అభియాన్ కమిటీ, ఎయిమ్స్, బీబీనగర్‌లోని హాస్పిటల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్ కింద జరిగిన ఈ కీలక శిక్షణ అత్యవసర ప్రతిస్పందన నైపుణ్యాలను పెంపొంది చడంలో ఒక ముఖ్యమైన అడుగు ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ॥డా॥వికాస్ బాటియా, రాహుల్ నారంగ్, అభిషేక్ జె.అరోరా మార్గదర్శకత్వంలో నిర్వహించారు. డా॥వికాస్ జైన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లీడ్ ఇన్‌స్ట్రక్టర్,ల అంకిత భావంతో పనిచేసిన బృందానికి డా॥ఆల్కా వి బింగార్డియో, ఆఫిక్ మహ్మద్, అరుణ్ కెపి. అరుణ్‌లికి, నర్సింగ్ అధికారులు, వర్క్‌షాప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహార కార్యక్రమం

కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త



పట్టణంలోని కట్టా శ్రీ సాయిభవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతుల నేపధ్యంలో సాయంకాలం అల్పాహారం పంపిణీకి దాతలు మేళ్లచెరువు కోటేశ్వర రావు రూ. 12 వేలు, ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ సంధ్య రమణారెడ్డి రూ. 6 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అల్పాహర పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మీనాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.


## మెగావత్ వెంకటేశ్వర్లును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త జనవరి 30:

అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన డీసీపీ మెగావత్ వెంకటేశ్వర్లునాయక్ కుమారుడు మెగావత్ చంద్రతేజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈసందర్భంగా చంద్రతేజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట బీఅర్ఎస్ నాయకులు కేతావత్ బిక్షనాక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి


హాలియా, ప్రభాతవార్త జనవరి 30:



శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతికి సంబంధించిన నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికి గిరిజన సంఘం నాయకులు రమావత్ నాగేంద్రనాయక్, రమావత్ సర్ధార్‌నాయక్‌లు మంగళవారం వినతి పత్రం అందజేశారు. గతంలో ఉన్నటువంటి అఖల భారత బంజారా సేవా సంఘం బీఅర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా పని చేస్తూ ఉత్సవ జయంతి జరుపుకోవడం జరిగిందని, సంఘంలో ఉన్నటువంటి సభ్యులలో దాదాపు అందరూ బీఅర్ఎస్ పార్టీకి సంబంధించిన వారే ఉన్నారన్నారు. కావున ఈసంఘాన్ని ఎట్టి పరిస్థితుల్లో మరలా అవకాశం కల్పించకుండా ఉత్సవ కమిటీకి చైర్మన్‌గా ఉన్న తమరు నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రజా సంఘాల సమక్షంలో ఫిబ్రవరి మాసంలో జరిగే 285వ జయంతికి నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి ఉత్సవాలు జరిగే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరారు.

## మహాత్మా గాంధీ బోధనలు అచరణీయం

హాలియా, ప్రభాతవార్త జనవరి 30:



మహాత్మా గాంధీ బోధనలు అచరనీయమని అనుముల మండలం చల్మారెడ్డి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. మంగళవారం గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి భారతదేశం స్వాతంత్రం కోసం అసహింయాఉత మార్గంలో అనేక పోరాటాలకు మార్గదర్శం చేసి దేశ ప్రజలను చైతన్యం చేసిన గొప్ప దేశభక్తుడు గాంధీజి అనికొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, గార్లపాటి శ్యామలాదేవి,

## ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

**మునగాల, జనవరి 30 ప్రభాతవార్త ;** ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్దమన సంఘటన మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గండికోట చిన్న వెంకులు గుడిసెలో నివసిస్తూ ఉండేవాడు. రోజు మాదిరిగా కూలీ పనులకు వెళ్లగా తన ఇంటిలో



మంటలు చెలరేగడాన్ని గుర్తించిన స్థానికులు అతనిక సమాచారం అందించారు. స్థానికులు మంటలను ఆర్పడానికి నీళ్ల చల్లాడు. రెవిన్యూ అధికారులకు సమాచారం అందించడంతో ఆర్ఐ రాధారెడ్డి పంచనామా నిర్వహించారు. తక్షణ సహాయం కింద భాదితుడికి బియ్యం అందజేశారు. భాదితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి

అనంతగిరి, జనవరి 30 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మ గాంధీ వర ్ధంతిని మంగళవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో రాష్ట్ర రాజకీయ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్య క్షుడు, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర ్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గం ప్రపంచ దేశాలు, మానవాళి ఆ మార్గాన్ని పాటించినంత కలం స్వేచ్ఛా వాయువులతో బ్రతకగలుగుతామనే విషయాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించి గాంధీజి పుట్టిన రోజును అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రపంచం మొత్తం పాటిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె రామారావు, ఎం. వెంకటయ్య, ఆకారం ముత్తయ్య, వీరబోయిన సైదులు, బాలకృష్ణ, కొండలు, మాణిక్యమ్మ, మనలమద అంజయ్య, వెంకన్న, గరిడేపల్లి వెంకట్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి, జనవరి 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంగళ వారం ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండల పరిధిలోని లక్కారం, శాంతినగర్, పాత గోల్‌తండా, త్రిపురవరం, అమీనాబాద్ గ్రామాల్లో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. అదే విధంగా అమీనాబాద్ గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ ముఖద్వారమునకు శంఖుస్థాపన చేశారు. త్రిపురవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవన నిర్మాణానికి, బస్‌షెల్టర్ నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా త్రిపురవరంలో పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా శాఖల అధికారులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త ;** దశరథ మెమోరియల్ ఫౌండేషన్ వారు గత సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన నిర్వహించినటువంటి టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు బహుమతులను మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కె. భవ్యశ్రీ(నల్లబండగూడెం), ఎస్‌కె నజ్మీన్(నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల), ఈశ్వర్(పాలవరం) ఉన్నారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల విభాగంలో మిథున్ సాయి(తేజ విద్యాలయ), సిమ్రాన్ భాను(తేజ టాలెంట్ స్కూల్), లిఖిత్ సాయి(తేజ విద్యాలయ) గెలుపొందినట్లు వారు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈవో సలీం షరీఫ్ విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మీనాక్షి, మోటివేషనల్ స్పీకర్ చారుగండ్ల రాజశేఖర్ ఫౌండేషన్ తరపున కార్యక్రమ నిరా ్వహకులు రామదాసు, వెంకటరామయ్య, అరుంధతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



## ఘనంగా జాతిపితకు నివాళులు

*కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ఆర్యవైశయ సంఘాలు, వాసవి క్లబ్స్, రాజకీయ పక్షాలు జాతి పితకు ఘనంగా నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో పాత ఎంపిపి కార్యాలయంలో గల గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ గాంధీజి అనుసరించిన శాంతి, సహనం తదితర అంశాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాసవి క్లబ్, కోదాడ, వాసవి యూత్ క్లబ్ కోదాడ, వాసవి సీనియర్ సిటిజన్స్ కోదాడ సర్కిల్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు, రాయపూడి వెంకటనారాయణ, చల్లా ప్రకాష్‌రావు, గరిణె కోటేశ్వరరావు, వంగవీటి నాగరాజు, జగిని ప్రసాద్, చల్లా లక్ష్మీనర్స య్య, యాదా సుధాకర్, ఇమ్మడి రమేష్, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్‌చంద్ర, అఖిల్, చిత్తలూరి భాస్కర్,



కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్‌సి చల్లా లక్ష్మీనర్స య్య, జగిని ప్రసాద్, వంగవీటి లోకేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి సతీష్‌బాబు, సేకు రమేష్, గుడుగుంట్ల సాయి, గుండా ప్రవీణ్, గెల్లా లక్ష్మీనారాయణ, చల్లా లక్ష్మణ్, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, మహబూబ్‌జానీ, ఎర్నేని బాబు, మున్సి పల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సి లర్లు షాబుద్దీన్, గంధం యాదగిరి, కర్రి సుబా ్బరావు, నిరంజన్‌రెడ్డి, బషీర్, బాగ్దాద్, పాలూరి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, సైదానాయక్, ఎస్. ధని, పిడతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## చెత్త కుండీల పంపిణీ

*నడిగూడెం, జనవరి 30 ప్రభాతవార్త*



క్రిభ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో ఇన్‌కమ్ జనరేషన ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు మూడు కుట్టు మిషన్లతో పాటు శానిటేషన్ కార్య క్రమంలో భాగంగా చెత్త కుండీలను మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్ అందజేశారు. సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ మునిరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

*కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంతచక్రవర్తి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఐఎస్ ప్రకాష్‌రావు కాలనీలో స్వచ్ఛభారత్ మొక్కలు నాటే కార్యక్రమాలను యూత్ క్లబ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లా డుతూ మనిషి మనగడకు అవసరమ ఆక్సి జన్ అందించే శక్తి వృక్ష సముదాయాలకు ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో నిర్మాణాలు, వాహనాలు పెరగడంతో చెట్ల పెంపకం తగ్గిపోయిందన్నారు. దీంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. పర్యావరణానికి ముప్పు ఏర్పడితే మానవ మనుగడకు విఘాతం కలగుతుందన్నారు. మొక్కలు నాటడం సంరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి కనీస భాధ్యత అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ మొక్కలు నాటే కార్య క్రమాలను తరుచుగా నిర్వహించలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భరత్ చంద్ర, జగిని ప్రసాద్, బెలిదె భరత్‌కుమార్, గరిణె కోటేశ్వరరావు, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, ఇమ్మడి రమేష్, గుడుగుంట్ల శ్రీనివాసరావు, కందిబండ నిఖిల్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక

*నడిగూడెం, జనవరి 30 ప్రభాతవార్త*



మండలంలోని కాగిత రామ చంద్రాపురం గ్రామానికి చెందిన బాణాల అబ్రహాం ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర కార్య దర్శిగా ఎన్నికయ్యారు. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపన్న ఆయనను ఎన్నిక చేశారు. ఈ సందర్భం గా అబ్రహాం మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలను ఎన్నిక చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ, జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజి వర్ధంతి

*మునగాల, జనవరి 30 ప్రభాతవార్త*

జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో, గాంధీ పార్కులో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాలకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవీటి గురుమూర్తి, ఆర్యవైశ్య పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్బంగా ఆయన మాటా ్లడుతూ ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంలో వలసవాదరుల చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడి నేర్పిన మహనీయుడు జాతిపిత గాంధీకి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా చేధించవచ్చని నిరూపించిన మహ నీయుడు గాంధీజి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్య



క్షుడు కాపర్తి మణికంఠకుమార్, జిల్లా కోఆర్డినేటర్ పివిడి ప్రసాద్, ఆర్యవైశ్య పెద్దలు వాసా శ్రీనివాసరావు, కందిబండ మంగేష్, చక్క కిషోర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో వైద్య శిబిరం

*నడిగూడెం, జనవరి 30 ప్రభాతవార్త*



అనీమియా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ఆర్‌బిఎస్‌కె కార్య్ర కమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో రక్తహీనత లక్షణాలను గుర్తించి తగిన సూచనలు చేశారు. రక్తహీనత నివారణకు తీసుకోవాల్సి న చర్యలను వివ రించారు. మందులను పంపిణీ చేశారు. విద్యార్థులు రక్తహీనత లేకుండా చూసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ సోమయ్య, డాక్టర్ సునీత, కృష్ణవేణి, సైదులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి

*నడిగూడెం, జనవరి 30 ప్రభాతవార్త*



జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని మండల కేంద్రమైన నడిగూడెంలో మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పలువురు నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రో ద్యమంలో గాంధీ నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి గుండు పద్మ శ్రీనివాస్, నాయకులు పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, గుండు విజయరామారావు, జలీల్, మహిముద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయరాఘవపురం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ గ్రామ కమిటీ ఎన్నిక

*మునగాల, జనవరి 30 ప్రభాతవార్త*



మండల పరిధిలోని విజయరాఘవపురం సీనియర్ సిటిజన్ అసో సియేషన్ టాస్కా గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకరి సైదయ్య, ఉపాధ్యక్షులుగా గుండు నర్స య్య, కార్య దర్శిగా దొంగరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా దొంగరి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుంకరి పిచ్చయ్య, కోశాధికారిగా మొగిలిచర్ల రామ య్య, కార్యవర్గ సభ్యులుగా సుంకరి రామస్వామి, గన్నా వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నట్లు తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ టాస్కా జిల్లా అధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి తెలిపారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

స్థానిక బ్రహ్మంగారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి సన్నిధిలో 81వ మంగళవారం అన్నప్రసాద వితరణ సుమారు 450 మంది భక్తులకు ప్రతి నెల చందాదారుల సహాయ సహచీకారాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, వి. కృష్ణమూర్తి, బ్యాటరీచారి, వి. రామారావు, ఎం. నరేష్, పి. శేషు, ఆకుల పుల్లారావు, ఉపేందర్, మంచికంటి గాంధీ, చీదెళ్ల సురేష్, సతీష్, లక్ష్మీ నారాయణ, ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, పుల్లయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన ఎస్ఐకి సన్మానం

వలిగొండ (ప్రభాతవార్త):



వలిగొండ నూతన ఎస్ఐ మహేందర్ లాల్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బతిని నాగేష్, పూసుకూరి లింగ స్వామి, శ్యామల సాయి కుమార్, గొలుసుల దుర్గా ప్రసాద్, కాల్కూరి మధు, మైసోళ్ల వేణు, పిట్టల శేఖర్, వెంకటేష్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వర్కట్ పల్లి సర్పంచ్ మీసాల శేఖర్, నూతన ఎస్ఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజాపేటలో సామూహిక కుష్టు నివారణ ప్రతిజ్ఞ

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఏఎన్ఎం అనిత, ఆశా జయశ్రీలు పాల్గొన్న వారందరిచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్తా, మంచాల భద్రయ్య, ఊట్కూరి అశోక్ గౌడ్, జూకంటి ప్రవీణ్ కుమార్, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకల జస్వంత్, కాయితి బాల్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వెంకటేశం, సోమసాని రాజమల్లయ్య, అకంతి బాలయ్య, నమిల మహేందర్ గౌడ్, ఐరేని నవీన్ కుమార్, గొల్లపల్లి సాయి, పొన్న సంతోష్, ఎద్ల బాలలక్ష్మి, బూత్కూరి నర్సిరెడ్డి, పుల్లంగారి పోచయ్య, గవ్వల సిద్దేశ్వర్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, బుడమ సత్యనారాయణ, ఉప్పల రమేష్, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు. కుష్టు నివారణ చర్యలు, వ్యాధిగ్రస్తుల పట్ల ప్రజలు చేపట్టాల్సిన వివరాలను తెలియజేశారు.

## నమిల గ్రామ పాలకవర్గం అభినందన వీడ్కోలు సభ

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం నమిల గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు అభినందన సభ మంగళవారం వట్టిపల్లి శ్రీనివాస గౌడ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సర్పంచి మేకల మమత, వార్డు సభ్యులను అభినందిస్తూ పాల్గొన్న పలువురు మాట్లాడారు. అనంతరం శాలువా, పూలమాలలు, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, ఉపసర్పంచి కాడిగళ్ల స్వామి, దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, కాయతి బాల్ రెడ్డి, నమిల హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మ గోవర్ధన్ రెడ్డి, పోశం గళ్ళ నవనీత, సోమవారం సరళ, బత్తిని కళ్యాణి, మంత్రి రాజు, గొట్టిపాముల పద్మ, సిల్వేరు శేఖర్, గవ్వల సిద్దేశ్వర్, మాయకోటి రాజు, యాకూబ్ పాష, బత్తిని సుధాకర్, బొమ్మగాని రేణుక, మార్కశివ, పులి రమేష్, పులి జహంగీర్, పులి సత్యనారాయణ, బాష్యం అశోక్, కారోబార్ యాకయ్య, అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింసల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్ఫూర్తి ప్రధాత మహాత్మా గాంధీ

రాజాపేట (ప్రభాతవార్త):

సత్యం, అహింసల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్ఫూర్తి ప్రధాత జాతిపిత మహాత్మా గాంధీ అని పలువురు స్పష్టం చేశారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాజాపేట పట్టణ శాఖ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేడు ఫౌండేషన్ ఛైర్మన్ రేగు సిద్దులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాల్గొన్న పలువురు పెద్దలు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవ స్వాతంత్రోద్యమ వివరాలను తెలియజేస్తూ ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని కోరారు. అందుకోసం సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజులు, నారికేళ సమర్పణ చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ పూలతో మహాత్మా గాంధీ పాదాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంచాల భద్రయ్య, ఊట్కూరి అశోక్ గౌడ్, జూకంటి ప్రవీణ్



కుమార్, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్, కాయితి బాల్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వెంకటేశం, సోమసాని రాజమల్లయ్య, అంకతి బాలయ్య, గొల్లపల్లి సాయి, పొన్న సంతోష, ఎదలన బాలలక్ష్మి, బూత్కూరి నర్సిరెడ్డి, పుల్లంగారి పోచయ్య, గవ్వల సిద్దేశ్వర్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, బుడమ సత్యనారాయణ, ఉప్పల రమేష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## సర్పంచులకు వీడ్కోలు సమావేశం

### -ఆలేరు మండల ఎంపీపీ అశోక్

ఆలేరు (ప్రభాతవార్త):

ఫిబ్రవరి ఒకటవ తేదీన సర్పంచ్‌లా పదవి కాలం పూర్తి అవుతున్న సందర్భంగా మండల ఎంపీపీ గంధమల్ల అశోక్ మంగళవారం ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు వీడ్కోలు సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఈ ఐదు సంవత్సరాలు సర్పంచులు చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు పని చేశారని తెలిపారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాలలో జరిగిన సమస్యలు వ్యక్తిగతంగా కాకుండా ప్రజలు కోరకే సమస్యలు పరిష్కరించామని అన్నారు. ఏదిఏమైనా అందరితో కలిసి మెలిసి ఉండి ప్రజాపాలన చేశామని, అలాంటి తీపి జ్ఞాపకాలు మళ్లీ రావని గుర్తు చేశారు. మండల ఎంపీపీ అశోక్ గ్రామ సర్పంచులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు



తినిపించి ఒకరికొకరు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ సలీం, మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, బత్తుల నరేందర్ రెడ్డి, బాకీ లక్ష్మి మల్లయ్య, సర్పంచులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రాంప్రసాద్, పులగం పద్మ యాదిరిరెడ్డి, మహేందర్ రెడ్డి, సమరసింహారెడ్డి, బండ పద్మ, పర్వాతాలు శ్రీశైలం, పారుపెల్లి లావణ్య, పాందరి లక్ష్మి సుజాత, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)

ఫిబ్రవరి 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ దేశవ్యాప్తసమ్మెను జయ ప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ సిఐటియు కార్యాలయంలో రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సంపన్నుల స్విస్ బ్యాంక్ ఖాతాలో సొమ్మును రప్పించి పేదల ఖాతాలో రూ.15లక్షలు జమ చేస్తానని, 2 కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి కల్పిస్తామని మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయారని విమర్శించారు. దేశంలో మతచిచ్చు ను రెచ్చగొట్టి తిరిగి మూడవ సారిఅధికారంలోకి రావడానికి బిజెపి పార్టీ చేస్తున్న కుట్రను ప్రజలు





నమ్మవద్దని లౌకిక శక్తులకు మద్దతు ఇవ్వాలన్నారు. వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలు చేస్తే రైతులు తిరగబడటంతో తోక ముడిచారని ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోశీలం శ్రీను, కె.వెంకటనారాయణ, చెరుకు యాకలక్ష్మి, వట్టెపు సైదులు, అన ంతప్రకాశ్, రన్‌మియా, రణపంగు కృష్ణ, రామ్మూర్తి, స్వరాజ్యం, వజ్జె సైదులు, గంధమల్ల సోమన్న, యాతాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రవీందర్‌ను సన్మానించిన ఎమ్మార్పిఎస్ నాయకులు

పెన్‌పహాడ్,30జనవరి,(ప్రభాతవార్త):

స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పెరిక రవీందర్‌ను టిఎంఆర్‌పిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్‌కుమార్‌మాదిగ, యాదవ సంఘం నాయకులు బాలమల్లు రవి యాదవ్‌లు శాలువాలు కప్పి సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం పరిధిలోని శాంతి భద్రతల పట్ల ఫిర్యాదుదారులకు తగిన న్యాయం చేకూర్చాలని , గ్రామాలలో యువకుల భవిష్యత్తు పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. టిఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి సైదులు మాదిగ , జిల్లా అధ్యక్షులు మీసాల శివారం కృష్ణమాదిగ, మండల అధ్యక్షులు ఒగ్గు రవి మాదిగ, ప్రధాన కార్యదర్శి కొండేటి సందీప్ మాదిగ, జిల్లా కార్యదర్శి గంగరాపు సంజీవ, మీసాల దేవయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి నాగయ్య, గాంగరపు మహేష్, రవి యాదవ్, గంగరాపు నాగరాజు, గంగారపు కార్తీక్, కిన్నెర వేణు, లక్కపక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ సమస్యలు తీర్చి రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో రైతు భూములను ధరణి పోర్టల్‌లో ఆన్‌లైన్ చేయడం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని అన్న రైతుకూలీ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు పల్నాటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడుతూ ధరణిపోర్టల్‌లో జరిగిన పొరపాట్ల వల్లఒకరి భూమిని మరొకరి పేరుమీద మార్చి రైతులను అధికారులు ఇబ్బందులపాలు చేశారని అన్నారు. రైతు కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే సమయంలో ప్రమాదానికి గురై చనిపోతే వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కూరెల్లి నర్సింహాచారి, నాయకులు రాగం నాగయ్య, భిక్షంనాయక్, భిక్షావారి, కుర్ర వెంకన్న, కస్తాల నాగరాజు, సిద్ధాంతి కృష్ణ, నాగేశ్వరరావు, ఏదుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేశారని ఫిర్యాదు చేస్తే పట్టించుకోవటం లేదు

### వారం తర్వాత ఎస్‌పి ఆఫీస్‌లో ఫిర్యాదు

**నల్లగొండ అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:**

తనపై కొంత మంది వ్యక్తులు దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేస్తే ఎస్ఐ పట్టించుకోలేదని, వారంరోజులుగా తిరిగి విసిగిపోయి ఎస్‌పి కార్యాలయంలో మంగళవారం ఓ బాధితుడు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు చేసిన అనంతరం బాధితుడు వెల్లడించిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన చింతప్రేమ్ రంజిత్ సునీల్ కుమార్ ఈనెల 17వ తేదిన శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకారం గ్రామంలో ఓ శుభకార్యానికి వెళ్ళానని, అదే రోజు ఉదయం 10.30 ని.లకు నార్కట్‌పల్లి మండల క్కినేపల్లి గ్రామానికి చెందిన మచ్చకోటేష్,కత్తుల పురుషోత్తం,కత్తుల వెంకటయ్య, యాదమ్మ, మచ్చ రామలింగమ్మ,శాపల్లి గ్రామానికి చెందిన భాషపాకస్వామి, ఫరోడా గ్రామానికి చెందిన మాగి నర్సమ్మ, చింత ఉమామహేశ్వరిలు తనపై ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేశారనితెలిపారు. తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 100కి కాల్ చేసి శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. అనంతరం



నకిరేకల్ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఎస్ఐ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ప్రాణభయం ఉన్నదని, గత పదిరోజులుగా పోలీస్ స్టేషన్ తిరిగినా న్యాయం చేయలేదని అన్నారు. దీంతో పైఅధికారి సిఐని కలిసినా న్యాయం జరగకపోవడంతో ఎస్‌పి కార్యాలయంలో అధనపు ఎస్‌పికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనపై దాడిచేసిన నింధితులను, ఫిర్యాదు చేసినా పట్టించుకోని శాలిగౌరారం స్టేషన్ ఇంచార్జిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు.

# కోవిడ్ సమయంలో డాక్టర్ల సేవలు వెలకట్టలేనివి

### ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి

**నల్లగొండ అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:**

కోవిడ్ సమయంలో డాక్టర్లు చేసిన సేవలు వెలకట్టలేని ఐఎంఏ నీలగిరి బ్రాంచన అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి కొనియాడారు. ఐఎంఏ ఢిల్లీ పిలుపు మేరకు మంగళవారం కోవిడ్ సమయంలో సేవలందిస్తూ కోవిడ్ వలన చనిపోయిన డాక్టర్ అభిషేక్‌రాజు కుటుంబాన్ని వారి పిల్లలను పరామర్శించి రాజు ఫోటోకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలగిరి ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి మాట్లాడుతూ రాజు కుటుంబా నికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వైద్యపరంగా ఏదైనా అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించాలని చెప్పేసి కోరారు. అలాగే దేశవ్యాప్తంగా కోవిడ్ సమయంలో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది అనేక సేవలందించి వారి ప్రాణాలను పనంగా పెట్టి కోవిడ్‌తో బాధ పడుతున్న పేషెంట్స్ కు ప్రాణాలు పోషరన్నారు. కోవిడ్ కాలంలో మరణించిన మెడికల్ సిబ్బంది ఆత్మకు శాంతి కలగాలని అలాగే వాళ్ళ కుటుంబాలకు



ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఏవి శ్రీనివాస్‌రావు, తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ పుల్లారావు, నీలగిరి ఐఎంఏ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ పివిఎన్ మూర్తి, నీలగిరి ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఘనంగా గాంధీ వర్ధంతి

**నల్లగొండ అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:**



మహాత్మాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నల్లగొండ పట్టణంలోని మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు గాంధీ శాంతియుత మార్గంలో సత్యాగ్రహాలతో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి మహాత్ముడయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూరెడ్డి సరస్వతి, లలిత, మాజీ కౌన్సిలర్ మండది శ్రీనివాస్‌రెడ్డి, దేవుని వెంకన్న, బీరం కరుణాకర్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, నంద్యాల వీర, బ్రహ్మానందరెడ్డి, మామిడి కార్తీక్, పాదం అనిల్, జహంగీర్, యామ మురళి, వెంకన్న, రజిత, రెడ్డిమల్ల గాల్లయ్య, సిద్దార్థ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధి పైనా అవగాహన గురించి ప్రతిజ్ఞ

**గుర్రంపోడ్, జనవరి 30, ప్రభాతవార్త:**



పాశంవారిగూడెంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రజలకు కుష్టి వ్యాధి నుండి విముక్తి కలిగించుకునేందుకు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు గురించి వివరిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆశా వర్కర్ పాశం శ్రీలత అంగన్వాడీ హెల్పర్ కంచు సత్తెమ్మ సెక్రటరీ రమేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**కేతేపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. 5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు, మరియు కొర్లపాహడ్ గ్రామంలో రూ. 10లక్షలతో సిసి రోడ్డు శంకుస్థాపన మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. వీరితో పాటు స్థానిక సర్పంచ్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎంపి బడుగుల ఇంట విషాదం

**కేతేపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో రాజ్యసభ సభ్యులు మరియు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ నాయనమ్మ బడుగుల శ్రీరాములమ్మ అనారోగ్యంతో మంగళవారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న ఎంపి లింగయ్య యాదవ్ హుటా హుటిన గ్రామానికి వచ్చి పార్థివ దేహాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రివర్యులు సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మరియు యాదాద్రి జెడ్పి చైర్‌పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి గ్రామానికి వచ్చి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త:**



శ్రీ సత్యసాయి ధ్యాన మండలి నిర్వహించిన ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ కార్యక్రమం చివరి రోజు మంగళవారం భిక్షమయ్య గురూజీ ఆధ్వర్యం లో కొనసాగింది. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించా లంటే తనకు తానే సన్మార్గంలో నడుచుకోవాల్సి ఉంటుందని ఆరోగ్యకరమైన జాగ్రత్తలను పాటించాలని అన్నారు. శిక్షణలో అందరికీ ఉప యోగంగా ధ్యానం యోగతో పాటు పలు సూచనలు నడుచుకోవాల్సిన పద్దతు లను భిక్షమయ్య గురూజీ వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు సంపత్, బాపురెడ్డి, ఇస్మాయిల్, శ్రీకాంత్, మల్లికార్జున్, కుర్రె రవి, రేగొండ వేణు మాధవ్, కూరేళ్ళ యాదయ్య, సాల్వేరు బాలరాజు పలువురు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

**చౌటుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం చింతలగూడెం, దామెర గ్రామాల్లో మంగళవారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాల్లో డా॥ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా సమకూర్చిన మందులు, దివీస్ స్కూల్ బ్యాగులను ఆయా గ్రామాల సర పంచలు కె.రేణుక గణేష్‌లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానో పాధ్యాయులు ఉపేందర్, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# మహాత్మాగాంధి జీవితం అందరికీ ఆదర్శనీయం

నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త

శాంతి అహింసలే జీవన పరమావధిగా జీవితాన్ని కొనసాగించి భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారకులైన జాతిపిత మహాత్మాగాంధి జీవితం అందరికీ ఆదర్శనీయమని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్యలు అన్నారు. మంగళవారం మహాత్ముని వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ ఆర్య వైశ్య అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య ఆధ్వర్యంలో స్థానిక వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మహాత్ముని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.మహాత్మాగాంధి అడుగుజాడల్లోనే ఆర్యవైశ్యులు కూడా శాంతి కాముకులుగా సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నా రని అన్నారు. కార్యక్రమంలో రాధారపు భిక్షపతి, ఆర్యవైశ్య నాయ కులు దాచెపల్లి రంగయ్య, రవీందర్,బూరుగు జనార్ధన్, చల్లా వాసు దేవ్, బండారు శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాస్, తడకమళ్ళ నరేష్,దోసపాటి ప్రసాద్, దోసపాటి కోటయ్య, దోసపాటి వేణు, పల్లెర్ల నాగరాజు, కర్నాటి



శ్రీనివాస్, నల్లగొండ నాగరాజు, తడకమల్ల వీరప్రసాద్, ఇడుకుళ్ళ సంపత్, బండారు శేఖర్,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, రాధారపు భిక్ష పతి, సట్టు సత్తయ్య, సిలివేరు గిరి, భరత్, పబ్బతి ప్రసాద్,మహేశ్,చా ంద్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మిళిత సమాజ మార్గదర్శి మహాత్మాగాంధి - గోపాల్ రెడ్డి

నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త

మారుతున్న సామాజిక పరిస్థితులలో మహాత్ముని తత్వం ఒక సమ్మిళిత సమాజానికి చక్కని పునాదిగా అభివర్ణించారు మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం విశ్వవిద్యాలయం ఆవరణలో "అమర వీరుల సంస్మరణ"దినంగా భావించే మహాత్మాగాంధి వర్ధంతి సభలో ఆయన పాల్గొని మహాత్మునికి నివాళులు అర్పించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.స్వాతంత్ర్య సముపార్జనలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించడం, వారి స్ఫూర్తిగా ముందుకు సాగడం దేశానికి శ్రేయస్కరం అన్నారు.విద్యార్థులు చరిత్ర పట్ల



అవగాహన కలిగి భావి భారతాన్ని నిర్మించడానికి పూనుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, ప్రిన్సిపాల్ కె.అరుణ ప్రియ, అధ్యాపకులు మారం వెంకటరమణారెడ్డి, జ్యోతి, వై.ప్రశాంతి, పండరయ్య, ఒగ్గు సైదులు, నలకంఠం శేఖర్, స్వప్న,తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు మహాత్మునికి నివాళులు అర్పించారు.

## వ్యర్థ రసాయన జలాల ట్యాంకర్ పట్టివేత

చిట్యాల రూరల్, జనవరి 30,ప్రభాతవార్త:


చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ రసాయన జలాలను గుట్టు చప్పుడు కాకుండా జాతీయ రహదారి పక్కన పారబోస్తున్న లారీ ట్యాంకర్‌ను సోమవారం రాత్రి స్థానికులు పట్టుకున్నారు. గ్రామ శివారులో, జాతీయ రహదారులు ప్రక్కన, చెరువుల్లో గత కొన్ని రోజులుగా అక్రమార్కులు ఫార్మా రసాయన వ్యర్థాలను రాత్రి సమయంలో వదులుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు వ్యర్థాల నుంచి వచ్చే వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గుండ్రాంపల్లికి చెందిన కొందరు యువకులు సోమవారం అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా



గ్రామ శివారులో పారబోస్తున్న లారీ ట్యాంకర్‌ను పట్టుకొని పోలీసులకు సమాచారం అందించగా ట్యాంకర్‌ను సీజ్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

## వ్యాపరస్తులకు అండగా ఉంటా - ఎస్సై


నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త



పట్టణంలోని వ్యాపరస్తులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని , ఎటువంటి అనుమానితులు తారసపడినా తమకు సమాచారం అందించాలని నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి అన్నారు.నిజాయితీగా వ్యాపారం చేసేవారికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు.మంగళవారం నార్కట్‌పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వకరించిన ఆయనకు నార్కట్‌పల్లి పట్టణ కేంద్ర ఆర్యవైశ్యులు ఆయనను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి ప్రసాద్, బూర్గు జనార్ధన్, చల్లా వాసుదేవ్, దోసపాటి కోటయ్య, దోసపాటి వేణు, పల్లెర్ల నాగరాజు, కర్నాటి శ్రీనివాస్, నల్లగొండ నాగరాజు, తడకమల్ల వీరప్రసాద్, ఇడుకుళ్ళ సంపత్, బండారు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ సముద్రం ప్రాజెక్టు కాల్వ అలైన్మెంట్ మ్యాపు పరిశీలన

చిట్యాల రూరల్, జనవరి 30,ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ పరిధి నుండి వెళ్ళే బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కాల్వ పొడిగింపులో వ్యవసాయ భూములను కోల్పోనున్న రైతులతో మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నల్లగొండ ఆర్డీవో ఎన్. రవి పాల్గొన్నారు. ఈసందర్భంగా కాల్వ పొడగింపు అలైన్మెంట్ మ్యాపును ఆయన అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. కాల్వ పొడగింపులో కోల్పోతున్న భూములకు బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని కాల్వ పొడగింపు అలైన్మెంట్ మార్చాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి. దశరథ, ఇరిగేషన్ అధికారులు, సర్వేయర్లు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్ళిన అధికారికి సన్మాన కార్యక్రమం

గుర్రంపోడ్, జనవరి 30, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలంలోని ఇందిరా క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌గా గత ఎనిమిది సంవత్సరాల నుండి మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్ళిన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ మైశేశ్వర్‌రావు మండల సంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం విలేజ్ బుక్కీపర్లు సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో గత 8 సంవత్సరాల కాలంలో మండలంలో మహిళా సంఘాల బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రాజేశ్వరి శేఖర్ శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సైదులు సిబ్బంది పద్మ సంధ్య సంఘమిత్ర అధ్యక్షురాలు ఉమా విఓఎల సంఘం అధ్యక్షరాలు సల్వాది సైదమ్మ లక్ష్మి సునీత శంకర్‌యాదవ్, వెంకటయ్య ఎల్లయ్య, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి

-రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్

చింతపల్లి ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో మహాత్మ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా రాటకొండ గణేష్ జ్ఞాపకార్థంగా న్యూట్రిషన్ పార్కులో నిర్మించిన గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొని యాడారు. గాంధీ సాధించి పెట్టిన స్వాతంత్ర ఫలాలను ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు కురుమేటి బజార్, నాదిరి రమేష్, గౌని జంగయ్య, ఉపసర్పంచ్ పెంటమల్ల జంగయ్య, వార్డు సభ్యులు పోల మోని అయోధ్య, కొండ్రెడ్డి రాములు, చిలువురు జంగయ్య పాల్గొన్నారు.

## నైబాయిలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలోని నైబాయి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం మంగళవారం శంకుస్థాపన చేసి గ్రామాభివృద్ధికి సహకరిస్తానని మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థాణిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దొంగల ముఠా అరెస్ట్..

**3లక్షల విలువైన కాపర్‌వైర్, అయిల్, 3 ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి**



మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త : జల్సాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం పొలాల వద్ద నిర్మానుష్యంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను పగలగొట్టి, అందులోని కాపర్‌వైర్, అయిల్‌ను దొంగతనం చేస్తున్న దొంగల ముఠాను మిర్యాలగూడ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం పట్టణ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి నిందితుల వివరాలను వెల్లడించారు. నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన కుంచం కోటేష్, రూపాని గోపి, రూపాని నాగయ్య, వరికుప్పల శ్రీను, ఒర్సు నాగరాజు, కుంచం విజయ్‌లు ముఠాలుగా ఏర్పడి సులభంగా డబ్బులు సంపాదించి తమ జల్సాలు, వ్యసనాలు తీర్చుకోవడానికి ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగలను, అయిల్ దొంగిలించేందుకు పథకం



వేశారు. అనుకున్నదే తడువుగా మిర్యాలగూడ, వేములపల్లి, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, త్రిపురారం తదితర ప్రాంతాల్లో ద్విచక్రవాహనలపై తిరుగుతూ పొలాల వద్ద నిర్మానుష్యంగా ఉన్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించి, పగలగొట్టి వాటిలోని రాగి తీగలను, అయిల్‌ను దొంగిలించకపోయారన్నారు. సుమారు మూడు లక్షల విలువైన 305కిలోల రాగి తీగలను, అయిల్‌ను దొంగిలించకపోయి వెంటనే అమ్మితే దొరికిపోతామని స్వగ్రామంలో నిలువ చేసుకున్నారు. మంగళవారం దానిలో కొంత రాగి తీగలను పాత ఇనుపసామానుల షాపులో అమ్మి సొమ్ము చేసుకునేందుకు మిర్యాలగూడకు వస్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రెండు పట్టణ పోలీసులకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. వారిని పోలీసులు విచారించడంతో మొత్తం ముఠా వివరాలు వెల్లడించారు. నిందితుల నుండి దొంగిలించిన రాగితీగలతోపాటు రెండు ద్విచక్రవాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు రిమాండ్ చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన రెండవ పట్టణ సిఐ నర్సింహారావు, ఎస్‌ఐలు కృష్ణయ్య, రాంబాబు, విజయ్‌కుమార్, వీరశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు రవి, నరేష్‌కుమార్, అక్బర్, రామకృష్ణలను డిఎస్‌పి వెంకటగిరి, జిల్లా ఎస్‌పి చందనదీప్తిలు అభినందించారు.

# ఈ గ్రామ్ స్వరాజ్‌లో జిపి అభివృద్ధి ప్రణాళికలు అప్‌లోడ్ చేయాలి



ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో ఇంటి పన్ను వన్నులు వసూలు నిర్దేశించిన సమయం నాటికి నూరు శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీ కాలం త్వరలో ముగియనున్నందున పారదర్శకంగా అన్ని గ్రామపంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామక ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కడా కూడా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించవద్దని పేర్కొన్నారు. గ్రామపంచాయితీల్లో పన్ను వసూలు నిర్దేశించిన సమయానికి నూరు శాతం వసూలు అయ్యేలా చూడాలని, ఇప్పటి వరకు 56 శాతం పన్ను వసూలు చేయడం జరిగిందని, అలాగే ఎంపిపిఓలు పన్నులుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీల నుండి కూడా పన్ను వసూలు చేయాలని సూచించారు. గ్రామపంచాయితీల్లో అత్యవసరమున్న జిపి భవనాలు, కాంపౌండ్ వాల్స్, పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, అలాగే మరమ్మత్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆ దిశగా ప్రతిపాదనలు ఉండాలని సూచించారు. జిపిలలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని సూచించారు. గ్రామపంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. 197 జిపిలలో ఎఫ్‌టిఓల మేరకు చెల్లింపులు చేపట్టాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా ఇంటి పన్ను వసూలు, ప్రత్యేక అధికారుల నియామకం, ఈజీఎస్ పనులపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో సీఈవో సురేష్‌కుమార్, డీఆర్‌డీవో కిరణ్‌కుమార్, డిపివో యాదయ్య, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి ప్రభాతవార్త: తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ సహాయంతో గజమాల వేసి సన్మానించారు. అనంతరం మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజలు బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు.

**ప్రమాదకరమైన మూలమలుపును పరిశీలించి ప్రభుత్వ విప్**

తుర్కపల్లి మండలం ముల్కలపల్లి-సంగ్య తండా మధ్య ఉన్న ప్రమాదకరమైన కెనాల్ మూలమలుపును ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య



వెంటనే పరిష్కరించాలని తెలిపారు. నేషనల్ హైవే ఈఈ, ఆర్ అండ్ బీ ఈఈ, ట్రాఫిక్ ఏసీపీతో మాట్లాడి భారీ గేట్స్, స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. యువకుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి ప్రమాదలు జరగకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# గ్రామాల్లో విషజ్వరాలు ప్రభలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి**



నిడమనూరు, జనవరి 30, ప్రభాతవార్త: గ్రామాల్లో ప్రజలు విషజ్వరాలు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు మండలం పార్వతీపురం గ్రామంలో ఆయన పర్యటించి విషజ్వరాలపై వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శితో శానిటైజేషన్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం గత 15 రోజులుగా విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజలను అయన పరామర్శించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా అయన హాలియా మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి పార్వతీపురం గ్రామంలో రెండు రోజులకోసారి శానిటైజేషన్ చేయించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీపీ యడవెల్లి రంగశాయిరెడ్డి, హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నిడమనూరు జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, వివేక్, ఉన్నం చిన్న వీరయ్య, యడవెల్లి వల్లభ్‌రెడ్డి, ఎంపీటీసీ మజ్జిగపు లక్ష్మి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు ముంగి జ్యోతి శివమారయ్యయాదవ్, నర్మద, వెంకటరమణ, విజయ్‌కుమార్, కృష్ణవేణి, శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, యాదగిరి, డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, డీఎంవో దుర్గయ్య, వాసుదేవరెడ్డి, డాక్టర్ మాధవ్‌కుమార్, మోహిద్, అంజనేయులు, శిరీష, సర్పంచ్‌లు, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

# పార్టీ ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటాం

**-బాధిత కుటుంబ సభ్యులకు 2లక్షల పార్టీ భీమా చెక్కును అందజేత**

**-పిల్లల ఉన్నత చదువులకు 50 వేయిల ఆర్థిక సహాయం**

**-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**అందజేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



పెద్దఅడిశర్లపల్లి, జనవరి30, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషిచేసి అధికారంలోకి తీసుకువచ్చిన ప్రతి కార్యకర్తల కోసం తామంతా అండగా ఉంటామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, మంగళవారం నాడు మండలంలోని అంగడిపేట గ్రామపంచాయతీకి చెందిన దండుగుల సైదులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో అతని కుటుంబ సభ్యులకు 2లక్షల ప్రమాద భీమా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య అధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పల కాపాడుకుంటామని ఆయన అన్నారు,సైదులు కూతురికి ఎం.బి.బిస్ ఉన్నత చదువుల కోరకు అయ్యే ఖర్చులు 50 వేయిల రూపాయలు ఆర్థిక సహాయమును తన సొంతంగా ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోడియానాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్‌రెడ్డి,వంగాల వెంకట్‌రెడ్డి ,పులి కుశలయ్య, బొల్లు సత్యనారాయణ,విడియాల రామయ్య, పాండు ,శేఖర్‌రెడ్డి, చిరంజీవి, సతీష్‌కుమార్, అక్బర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా కళ్యాణ నాయక్



చింతపల్లి ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జె.కళ్యాణ్ నాయక్ ఫిబ్రవరి ఒకటో తేదీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా చింతపల్లి మండల బీజేపీ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ్ నాయక్ 2019 శాసనసభ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. వారికి ఈ పదవి బాధ్యతలు రావడం హర్షించ దగ్గ విషయమని, వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు మురళీధర్‌రావు, కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు రాకేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు అనేక మంది పాల్గొంటున్నారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

చిట్యాల రూరల్, జనవరి 30,ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామశివారులోని జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం పెద్దకాపర్తి గ్రామ శివారుకు రాగానే అదుపుతప్పి రోడ్డు ప్రక్కన చెట్టుకు ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న మధు (32) అనే యువకుడికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బద్రి అనే మరో యువకుడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరు ఖమ్మం నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి మహిళ మృతి

నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త



బస్సు డ్రైవర నిర్లక్ష్యానికి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో ,ఓటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెర్వుగట్టు లోని పార్వతమ్మ ఆలయం ఆవరణలో పగిడిమర్రి గ్రామం కనగల్లు మండలానికి చెందిన ఇటికాల కళమ్మ (37) నిత్రిస్తుండగా, ట్రావెల్సు బస్సు నెం ఎపి29వి9122 ను హైద్రాబాదు మహదుర్ పురకు చెందిన అబ్దుల్ నఖి అనే డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో మృతురాలి పై నుండి వెళ్ళగా ఆమె తలకు తవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందినదని తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

## పిఆర్‌టియు తెలంగాణ మండల కార్యవర్గం ఎన్నిక

నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త





పిఆర్‌టియు తెలంగాణ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. పిఆర్‌టియు తెలంగాణ మండల నూతన మండల గైరవ అధ్యక్షునిగా గురిజాల నరేందర్, అధ్యక్షునిగా చింత యాదగిరి, ప్ర.కార్యదర్శి జూలకంటి మధుసుధన్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చెరుపల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కందిమళ్ళ కృష్ణారెడ్డి, ప్రజకార్యదర్శి కొడదల శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆదిమళ్ళ మణిరాజు, సిహెచ్ కళాంగాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల తనిఖీలు

కట్టంగూర్, జనవరి 30,ప్రభాతవార్త;



తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని టీఎస్ఎండీసీ సిబ్బంది ఇసుక లారీలను మంగళవారం తెల్లవారు జామున కట్టంగూరు వద్ద తనిఖీలు నిర్వహించారు. లారీలకు సంబంధించి ఇసుక ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు. ఇందులో ఎలాంటి అక్రమ రవాణా నిర్ధారించారు. లేదని అధికారులు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రాజెక్టు ఆఫీసర్ దశరథం, సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్పీ ఛైర్మన్ సందీప్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి

### ......మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్

దేవరకొండ,30జనవరి,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ ఛైర్మన్ సందీప్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం జరిగిన సమావేశంలో దుర్మార్గంగా వ్యవహరించిన తీరుపై దేవరకొండ మాజి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జెడ్పీ ఛైర్మన్ సందీప్‌రెడ్డిపై అధికారం, అహంకారంతో కోమటిరెడ్డి వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అహంకారంతో అడ్డగోలుగా నోటికి వచ్చినట్లుగా జెడ్పీ ఛైర్మన్‌పై దుర్భాషలాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి కోమటిరెడ్డి ప్రజలు, ప్రజా ప్రతినిధులు అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరిపైన నోరుపారేసుకుంటున్నారని అన్నారు. మొన్నటికిమొన్న రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టమని తన అహంకారాన్ని బయట పెట్టుకున్న మంత్రి సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటలో భాగంగా బిబినగర్ మండలం గూడూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ ఛైర్మన్‌పై అదే నోటి దురుసు చూపించారని మండిపడ్డారు. ప్రజా పాలన అన్ని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా ప్రతినిధులకు కూడా గౌరవం లేకుండా నియంతృత్వ ధోరణిలో పని చేస్తుం దన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అరాచకాలను అడ్డుకుని తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ దురహం కారంగా ప్రవర్తిసేనత ఊరుకునేది లేదని ,60లక్షల మంది కార్యకర్తల బలగం ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి అండగా ఉంటుందని, భరోసాగా నిలబడు తుందని రవీంద్రకుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంత దుర్మార్గపూరిత వ్యవహారాలకు దిగినా, ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు అయ్యేదాక కొట్లాడుతామని రవీంద్రకుమార్ వివరించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సాటి ప్రజా ప్రతినిధులకు ఘోర అవమానం జరుగుతుందని, మంత్రి కోమటిరెడ్డి వైఖరి గర్వనిమన్నారు. జడ్పీ ఛైర్మన్ సందీప్‌రెడ్డి మాట్లాడుతుంటే ,మాట్లాడింది చాలదన్నట్లు మంత్రి కోమటిరెడ్డి పోలీసులకు హుకూం జారీ చేసి బలవంతంగా సందీప్‌రెడ్డిని బయటకు పంపిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా కోమటిరెడ్డి పోకడలను తీవ్రంగా ఖండించాలని రవీంద్రకుమార్ కోరారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు , నాయకులు వంగాల ప్రతాప్‌రెడ్డి, కంకణాల వెంకట్‌రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, చింతపల్లి సుభాష్, ముక్కమల్ల బాలయ్య, వల్లపురెడ్డి ,తూం నాగార్జునరెడ్డి, టివిఎన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కసాని తిరుపతయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహస్రను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల రూరల్, జనవరి 30,ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె ప్రభాకర్ గౌడ్ సోదరుడు బొడిగె శివశంకర్ మమత దంపతుల కుమార్తె సహస్ర మొదటి జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేశ్‌గౌడ్, సర్పంచి రత్నం పుష్పనరసింహ, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు కోయగూర నర్సింహ్మా, బిఆర్ఎస్ మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు మొహమ్మద్ వాజీద్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా కళ్యాణ్ నాయక్

చింతపల్లి ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జె.కళ్యాణ్ నాయక్ ఫిబ్రవరి ఒకటో తేదీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా చింతపల్లి మండల బీజేపీ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ్ నాయక్ 2019 శాసనసభ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగ పోటీ చేశారు. వారికీ ఈ పదవి బాధ్యతలు రావడం హర్షించ దగ్గ విషయమని, వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు మురళీధర్‌రావు, కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు రాకేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు అనేక మంది పాల్గొంటున్నారని తెలిపారు.



## డాన్‌బోస్కో కళాశాలలో బాలల సంబరాలు

చండూరు,30జనవరి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో మంగళవారం చండూరు మున్సిపాలిటీలోని అన్ని విద్యాసంస్థల భాగస్వామ్యంతో యువత, బాలలు ఘనంగా పండుగ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మరియానికేతన్, గీతా విద్యావిద్యాలయం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, గాంధీజి, సన్‌షైన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వివిద రకాల గేమ్, స్పోర్ట్స్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందినవారికి కళాశాల యాజమాన్యం బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి మాట్లాడుతూ డాన్‌బోస్కో పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు విద్యతోపాటు ఆటలు , గేమ్స్‌లో పాల్గొనాలని, క్రీడలు మానసిక , శారీరక ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ వేడుకలలో కళాశాల అద్యాపకులు, విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ జన్మదిన వేడులను ఘనంగా నిర్వహించారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

టాలెంట్ పరీక్షలతో విద్యార్థుల్లో పోటీతత్వం, ప్రతిభ, నైపుణ్యం పెరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దశరద మెమోరియల్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎస్‌వివి ప్రసాద్ అధ్యక్షతన టాలెంట్ పరీక్షల విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలన్నారు. అరవిందశర్మ మెమోరియల్ బెస్ట్ స్కూల్ అవార్డుకు జడ్‌పిహెచ్‌ఎస్ నందిపాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గణేష్ పదివేల విలువైన స్పోర్ట్స్ మెటిరియల్‌ను అందజేశారు. ఇటీవల నిర్వహించిన టాలెంట్‌టెస్ట్‌లో ప్రభుత్వ స్కూల్స్ విభాగంలో టౌన్ టాఫర్స్‌గా జడ్‌పిహెచ్ఎస్ మిర్యాలగూడ పదవ తరగతి విద్యార్థిని ఇ.అక్షర, యాద్గార్‌పల్లి, బకాల్‌వాడ పాఠశాల విద్యార్థులు ఎస్‌కె సుబాని, భార్గవిలతో పాటు పలు పాఠశాలల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి సురేష్‌కుమార్, ఎంఇఒ బాలునాయక్, కౌన్సిలర్ రవినాయక్, బాలునాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఛలో సాగర్ కార్యక్రమానికి రైతులందరూ తరలిరావాలి

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 2న చేపట్టనున్న ఛలో సాగర్ కార్యక్రమానికి అయకట్టు పరిధిలోని రైతులందరు వేలాదిగా తరలిరావాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమకాల్వ పరిధిలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో బోర్లు, బావుల కింద సుమారు 30శాతం వరి పంట సాగు చేశారన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా బోర్లు బావులు ఎండిపోతున్నాయని, దాని ఫలితంగా చేతికి వచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే నీటి నిల్వను బట్టి ఎడమకాల్వకు నీళ్ల ఇవ్వాలన్నారు. ఎస్‌ఈ కార్యాలయ ఎదుటు జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, పాండు, రామ్మూర్తి, వినోద్‌నాయక్, సత్యనారాయణరావు, రామ్మూర్తి, పాపానాయక్, సైదులు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.




## యువత మహాత్ముని మార్గంలో నడవాలి

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*

అహింస, సత్యాగ్రహం అనే అయుదాలతో స్వాతంత్ర్యం సంగ్రామాన్ని ముందుకు నడపించిన జాతిపిత, మహాత్మాగాంధీ చూపినమార్గం సదా చిరస్మరణీయం, అనుసరణియమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) అన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అహింస మార్గంతోనే మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావాలని ఒక గొప్ప విలువలతో కూడిన ఉద్యమాన్ని నడిపి భారతవనికి స్వేచ్ఛ స్వతంత్రాలను తెచ్చిపెట్టిన గొప్ప మహానేత మహాత్మాగాంధీ అన్నారు. యువత మహాత్ముని మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, కౌన్సిలర్లు దేశిడి శేఖం ిరెడ్డి, రామకృష్ణ, ఎంప ిటిసిల ఫోరం జిల్లా ప్రధా నకార్యదర్శి బెజ్జం సాయి, గోదాల జానకీ రా ంరెడ్డి, కాంగ్రెస ్నాయ కులు, పట్ట ణ ప్రముఖులు, బిఎల్అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన

*త్రిపురారం,30జనవరి,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీల పాలక మండళ్ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగుస్తుంది. డిసెంబర్‌లో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడిప్పట్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు. చట్టం 2018ని అనురించి సర్పంచుల పదవీకాలం ముగిసిన వెంటనే తిరిగి ఎన్నికల నిర్వహించేలోపు (6నెలలవరకు )ప్రత్యామ్నాయంగా పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ,సర్పంచులనే పర్సన్ ఇన్చార్జులుగా నియమించే అవకాశం ఉంది. రెండో ప్రతిపాదనవైపు ప్రభుత్వం మొగ్గు చూపాలంటే చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందనేది అధికారులంటున్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతోపాటు వివిద శాఖల ఉన్నతాధికారులను, సిబ్బందిని నియమించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంది. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో 2019 ఫిబ్రవరి 1న పంచాయతీ పదవి బాధ్యతలు చేపట్టిన పాలక మండళ్ల స్థానంలో ప్రత్యేక అధికారుల జాబితా ఉన్నతాధికారులకు పంపిన ప్రత్యేక అధికారుల వివరాలు ఈ క్రింది విదంగా ఉన్నాయి.

త్రిపురారం ఆర్ అలివేలు మంగమ్మ(ఎంపిడివో, సత్యనారాయణపురం గాజుల ప్రమీల(తహసీల్దార్), పెద్ద దేవులపల్లి : ధూపాటి భిక్షంరాజు(ఎంపిఓ) రాజేంద్రనగర్: గార్లపాటి వెంకట్‌రెడ్డి(ఏఈపిఆర్, బాబా సాయిపేట బోడ మోహన్ గాంధీ (ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్) మర్రిగూడెం మూడ్ పార్వతి చౌహాన్(ఏఓ) అంజనపల్లి గాదె సైదులు(నాయబ్ తహసీల్దార్)జి. అన్నారం ఎండి అయేషా(ఏఈఈ) కుంకుండుచెట్టు తండా ఎస్.సురేష్(ఏఈ ఎన్‌ఎస్‌సి), అప్పలమ్మగూడెం జ్ఞానేశ్వర్ ప్రసాద్(పశువైద్యులు)బొర్రాయిపాలెం సంకమద్ది శశికళ(పశువైద్యులు)లోక్యాతండా కె.మురళి(ఉద్యానవనశాఖ అధికారి)బడాయిగడ్డ కె.నాగమణి(సూపర్వైజర్ ఐసిడిఎస్), బృందావన పురం విస్యతప్రభ(కార్యాలయ పర్యవేక్షకులు), అల్వాలపాడు ఎస్.శ్యా మల(ఏపివో), బెజ్జికల్ ఎస్.అశోక్‌కుమార్(ఏపిఎం) రాగడప తాటి శ్రీనివాసులు(సీనియర్ అసిస్టెంట్), నీలాయిగూడెం: గుండెబోయిన సైదులు యాదవ్(ఎంఆర్ఐ) కంపాలపల్లి వంగూరి ఝాన్సీ(ఏ : షేక్ అరీఫున్నిసాబేగం,(టైపిస్టు)వస్రాం తండా: గంధం స్వాతి( ఏఈ వో), దుగ్గేపల్లి: క్రా ంతికుమార్(ఏఈవో) లచ్చతండా :నాగరాజు(ఏఈవో) కంపసాగర్ (టెక్నికల్ అసిస్టెంట్) కొణతాలపల్లి :అలీ(టెక్నికల్ ), కామారెడ్డిగూడెం: బాలరాజు(టెక్నికల్ అసిస్టెంట్), సత్యంపాడు తండా :మచ్చ నవ్య(టెక్నికల్ అసిస్టె ంట్), పల ్గుతండా: కృష్ణ(టెక్నికల్ అసిస్టెంట్), మాటూరు మురళి(ఐకెపి సిసి) దొంకతండా : హేమానాయక్(ఐకెపి సిసి), కాపువారిగూడెం దేవ్ సింగ్(ఐకెపి సిసి)లను ప్రత్యేక అధికారులుగా పియమిసూనత ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఉన్నతాధికారుల తదుపరి ఉత్తర్వుల మేరకు ప్రతిపాదనలు అమలైతే వచ్చేనెల 1నుండి ప్రత్యేక అధికారుల పాలన మొదలవుతుంది.







## మెస్‌చార్జీలను వెంటనే విడుదల చేయాలి

### మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లేష్

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*




ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు పెంచి మెస్ చార్జీల జిఓను వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్రంలో బకాయిలో ఉన్న మెస్‌చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్, డివిజన్ అధ్యక్షులు జగన్‌నాయక్, సుమన్, ప్రసన్న, వీరన్న, శ్రావణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అచరనీయం

### పయిడిమర్రి నర్సింహ్మారావు

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*



ప్రశాంతమైన సమజా నిర్మాణం కోసం మహాత్ముడు చూపిన సత్యం శాంతి అహింస సిద్దాంతాలను పాటించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పయిడిమర్రి నర్సింహ్మారావు అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్యగౌడ్, ఇమ్రాన్, పోలగాని వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, జానపాటి రవి, చాంద్‌పాషా, కుక్కల సురేష్, పొలిశెట్టి అజయ్, కిరణ్, కుర్రా వెంకన్నయాదవ్, బాబురావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టురహిత సమాజ సాధనకు కృషి చేయాలి

*త్రిపురారం,30జనవరి,ప్రభాతవార్త:*



కుష్టు రహిత సమాజంకొరకు అందరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కేస రవి అన్నారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, చర్మంపై స్పర్శ కోల్పోయే దద్దుర్లు వస్తే సమీపంలోని వైద్యుని సలహా తీసుకోవాలని అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఈ మేరకు కుష్టు వ్యాధి నిర్మూలకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్, సిహెచ్ఓ తావునాయక్, సూపర్వైజర్లు కమలమ్మ, లలిత కుమారి, ఎంఎల్‌హెచ్‌లు శ్రవణ్‌కుమార్, బాబు, శాంతి, మేఘన, భవాని, సిబ్బంది పుట్టా గోపాల్‌రెడ్డి, నళిని కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలకవర్గ సభ్యులకు సన్మానం

*కొండమల్లేపల్లి 30 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో ఫిబ్రవరి 1న పదవీ కాలం ముగుస్తున్నందున మంగళవారం చింతకుంట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, ఉప సర్పంచ్ యేకుల సురేష్ మరియు వార్డు సభ్యులు రావుల విజయలక్ష్మి, పంది సాలమ్మ, గుండాల కాశయ్య, గ్యార సరిత, ఆంజనేయులు పాల్గొని గ్రామపంచాయతీకి వారు చేసిన సేవలను ఒకరినొకరు పంచుకోని అనంతరం ఒకరికొకరు గౌరవంతో సత్కరించుకున్నారు. అదేవిధంగా పాలకవర్గ సభ్యులు మొదటి పంచాయతీ కార్యదర్శి జైందర్ నాయక్, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి కృష్ణ,



పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఓట్లు వేసి గెలిపించి గ్రామాభివృద్ధికి సేవ చేసే భాగ్యాన్ని కలిగించినందుకు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అబివృద్ధికి, దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# ధోనియాల గ్రామానికి బస్సు సౌకర్యం

*కొండమల్లేపల్లి 30 ప్రభాతవార్త*



ధోనియాల గ్రామంలో బడి పిల్లలు, మహిళలు, వృద్ధులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు ఉండాలనే ఉద్దేశంతో గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ యాదవ్ విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపిన కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి.

# గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*మాడ్గులపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండలం, గ్యారకుంటపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ విజయ, ఎంపీటీసీ మసీముక్కు రజిత, ఉపసర్పంచ్ పిచ్చయ్య, మాజీ సర్పంచ్ విజయేందర్‌రెడ్డి, ఉప్పుల జీవన్‌రెడ్డి, మండల మహిళ కాంగ్రెస్ నాయకురాలు మారేపల్లి లక్ష్మిరెడ్డి, లక్ష్మారెడ్డి, జానయ్య, మామిడి వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



*మాడ్గులపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*

మాడుగ్గులపల్లి మండల కేంద్రంలోని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన క్రీడా పోటీలను మండల తహసీల్దార్, సహాయ సబ్ రిజిస్టార్ షేక్ జమీరోద్దిన్ ట్రాసు వేసి క్రీడలను ప్రారంభించారు. ఎంపీడీవో దండ జితేందర్‌రెడ్డి, ఎఎస్ఐ మహమ్మద్ జాఫర్ తదితరులు పాల్గొని గ్రామీణ ప్రాంతంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అంబేద్కర్ యూత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల సతీష్, అరుణ్‌కుమార్, అజయ్‌లతో పాటు మిర్యాలగూడ మండలం గుడూరు , వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామాలకు చెందిన క్రికెట్ జట్లు, గ్రామ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బండి శేషారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

*వేములపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన బండి శేషారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శేషారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బండి మహేందర్‌రెడ్డి, బండి యాదగిరిరెడ్డి, బండి శంకర్‌రెడ్డిలతో పాటు స్థానిక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

*తుంగతుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:*




విద్యార్థి దశ నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సఖి కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సఖి కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు పోకస్కో చట్టం, లింగ వివక్షత, సమానత్వం, పిల్లల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. వివిధ రకాల హెల్ప్‌లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తుండే విధంగా ఉదాహరణతో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు సహదేవ్, కృష్ణవేణి, రవికుమార్, హరికృష్ణ, రాజన్న, రాజు, సఖి సెంటర్ బాధ్యులు హేమలత, సుజాత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధికి కృషి చేసా

*పెద్దవూర, జనవరి 30 ప్రభాతవార్త:*



తండాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కెకెతండా గ్రామపంచాయతీ పరిధిలోని బాసోనిబావి తండాలో ఎమ్మెల్సీ సిడిపి నిధుల ద్వారా రూ.5లక్షల సీసీ రోడ్లను, రూ.5లక్షల మట్టి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, సర్పంచ్ శంకర్‌నాయక్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రమావత్ రవినాయక్, ఉపసర్పంచ్ చిరంజీవి, బానావత్ మోతిలాల్, రవి నాయక్, బికోజి నాయక్, మని నాయక్, రాంకోటి నాయక్, హర్యా నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, ఎల్లయ్య, అశోక్‌నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణలు, తమలపాకులతోఅర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాదవితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

*మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల పశువైద్యశాల ఆవరణలో ఈనెల 31న బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మెగా ఉచిత పశువైద్య శిబిరాన్ని, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, రైతులు, పశువుల పెంపకందారులంతా ఉపయోగించుకోవాలని మై హోం ఇండస్ట్రీస్ మహా సిమెంట్ అధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, మండల పశువైద్యాధికారి ఉషారాణి అన్నారు. అన్ని రకాల పశువులకు, గొర్రెలకు, మేకలకు ఉచిత వైద్యం, ఉచిత మందులు, వ్యాధినిరోధక టీకాలు, పెంపుడు కుక్కలకు ఉచిత వైద్యం, ఉచిత మందులు అందజేస్తామని, పశువుల, గొర్రెలు, మేకలకు, కుక్కల పెంపకందారులంతా ఉపయోగించుకోవాలని కోరారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

*శాలిగౌరారం 30 ప్రభాతవార్త*



శాలిగౌరారం మండలం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామెల్ పంపిణీ చేశారు. అనంతరం ఆకారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు కందల సమరంరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలు

## -ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు కేటాయించాలి

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మంగళవారం తహసిల్దార్‌కి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కోట రామచంద్రరెడ్డి మాట్లాడుతూ.. రెక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబాలు అనేక మంది కడుపేద కుటుంబాలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని, గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఎదురుచూస్తున్నారని, కానీ ప్రభుత్వం ఎక్కడ కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, కావున ప్రభుత్వం



వెంటనే ఇండ్లు, ఇంటి స్థలాలు లేని పేదలను గుర్తించి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్‌లను వెంటనే పేదలకు పంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు అంజిరెడ్డి, మంచాల మధు, గంగి రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వెంకటాపూర్ గ్రామాల్లో సిడిపి నిధుల ద్వారా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి,



ఎంపిటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, దొంకని మల్లేష్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో క్రీడలను వెలికి తీయాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

విద్యార్థుల్లో గల క్రీడలను వెలికి తీయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన మెరుగు అశోక్ కుమారుడు వాసాలమర్రి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఉన్ని కృష్ణ ఇటీవల జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనందున క్రీడలకు ప్రోత్సాహకంగా, వారికి ఖర్చులకు ఆర్థిక సహాయంగా రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలుగుల వెంకటేశ్వర్లు, పోగుల నరసింహులు, మెరుగు సతీష్, పలుగుల యాదగిరి, దొమ్మాట రాజు, పలుగుల జనార్ధన్, ఆకుల



శ్రీనివాస్, పర్వతం రాజు, గడ్డమీది వేణు, కాసుల సాయి మనోజ్, పోతురాజు మహేందర్, మచ్చ నరేష్, మచ్చ బాబు, మండలి భాను ప్రకాష్, పలుగుల ప్రశాంత్, బూసి ప్రకాష్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వలిగొండ (ప్రభాతవార్త):

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి డీటీఓ గంట రవిందర్ అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా స్థానిక గాయత్రి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మైనర్లు బైక్ నడపడం నేరం, మైనర్లకు వాహనాలు ఇవ్వకడం కూడా నేరమే అని, బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్స్, కారులో వెళ్లేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరి ధరించాలని, పిల్లలు తమ



తల్లిదండ్రులకు చెప్పాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీకి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట పట్టణంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద, గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, మండల అధ్యక్షులు



కానుగు బాలరాజ్ గౌడ్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో మహాత్మ గాంధీకి నివాళులు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, బిజ్జాల వెంకట లింగం, ఉప్పల రమేష్, ఉప్పల నర్సింలు, బిజ్జాల నాగేష్, బిజ్జాల ఈశ్వర్, బిజ్జాల విశ్వనాథం, బిజ్జాల స్వామి, బెజగం ఆత్మలింగం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం నరేందర్ అనారోగ్యంతో మరణించడంతో 1992–93 సంవత్సర 10వ తరగతి క్లాస్ మెంట్స్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తోటి ప్రాణ స్నేహితుడు మరణించడం చాలా బాధాకరమైన విషయమని, తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి క్లాస్ మెంట్స్ కల్లూరి రామచంద్రారెడ్డి, పిడుగు ఐలయ్య, తునికి శ్రీనివాస్ గౌడ్, ఆకుల శేఖర్, కూతురు నర్సింలు, గడ్డమీది యాదగిరి, సునావత్ మహేందర్, సునావత్ పత్య తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త

# పల్లెల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

త్రిపురారం,30జనవరి,(ప్రభాతవార్త):

పల్లెల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని నీలాయిగూడెం ,లచ్చతండాలలో ఉపాధిహామి నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎంపిపి అనుముల పాండమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తుందని, అందులోభాగంగానే వాటి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రణాళికలను అమలు పరుస్తుందన్నారు. ప్రజా భాగస్వామ్యంతో పూర్తి పారదర్శకతతో గ్రామాలకు అవసరమైన పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ముడిమాళ్ల కొండమ్మ, మంగతా నాయక్, ఎంపిటిసి గజ్జెల నారాయణమ్మ, బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైలారుశెట్టి సైదయ్య,ధర్మారెడ్డి, నర్సిరెడ్డి,పిఏసి ఎఈ గార్లపాటి వెంకటిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మహాత్మగాంధీకు ఘననివాళి

ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త):



మండలంలోని పోలీస్ స్టేషన్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా ఎస్ఐ నాగరాజు, సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరే మల్లేష్, ముజ్జిగ నరేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంకు హాజరైన టీపీసీసీ ఓబీసీ మెంబర్

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు పురపాలక సంఘం 9వ వార్డుకు చెందిన గౌర బాబు, భాగ్యమ్మ, సాయి, సాయి తేజ, నివాసంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంకు ఒగ్గు కళాకారులు, డోలు వాయిద్యాలు శివసత్తులు సమక్షంలో పుట్ట బంగారం బయలుదేరు కార్యక్రమంకు సోమవారం టీపీసీసీ ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, బాలరాజు, జెట్టా సిద్ధులు, కంతుల వెంకటేష్, మల్లేష్, శంకర్, ఆరిగె ప్రభాకర్, జెన్నె నర్సింహులు, వినయ్, కుక్క ధీరజ్, గౌర జహంగీర్, ఎగ్గిడి సాగర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాలికకు ఆర్థిక చేయూత

వలిగొండ (ప్రభాతవార్త):

మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన అంతటి లక్ష్మమ్మ కూతురు అంతటి ప్రశాంతి గత కొంత కాలంగా టీబీ వ్యాధితో బాధపడుతు ఉండగా వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులు లేక కేవలం ఫించను ఆర్జించగా స్పందించిన ఎవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం తన ఫౌండేషన్ సభ్యులచే అందించారు.

# పేదల ఇండ్ల కోసం రూ.74.80 కోట్లు మంజూరు పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో గల ఫణిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద ఆదర్శ మోడల్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకోసం పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.74.80 కోట్లు మంజూరు చేయడంపట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి భారీ సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పేదలు కలగంటున్న సొంత ఇంటి నిర్మాణం నెరవేర్చేందుకు అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా ఉన్న సమయంలో దేవాదాయ భూమిని కొనుగోలుచేసేందుకు హైకోర్టుకు వెళ్లి అనుమతితో కోట్ల రూపాయలు చెల్లించి 2,160 గృహాలను నిర్మించి 80శాతం పూర్తయిన తర్వాత 2014 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో ఈ ఇండ్ల నిర్మాణం నిలిచిపోవడం జరిగిందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అప్పటి సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి ఎన్నో శిలాఫలకాలు ప్రారంభించారని ఒక్క రూపాయికూడా ఇండ్ల నిర్మాణానికి ఇవ్వకుండా ఇక్కడి పేద ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అభివృద్ధే ధ్యేయంగా పని చేసే నాయకుడు, పేద



ప్రజల ఉత్తమన్న తిరిగి ఇండ్ల నిర్మాణం కోసం రూ.74.80 కోట్లు మంజూరు చేశారని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ, మంత్రి ఉత్తమ్ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జున్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాముల శివారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు, యరగాని గురవయ్యగౌడ్, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావణ్, పోతుల జ్ఞానయ్య, జక్కుల మల్లయ్య, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రీ, కంకణాల పుల్లయ్య, అజీజ్‌పాషా, కోలపూడి దయాకర్, ఎడ్ల విజయ్, కోలపూడి యోహాన్, పాశం రామరాజు, పిట్టల రవి, అయిల వెంకన్నగౌడ్, సైదానాయక్, దాసరి పున్నయ్య, పోటు నాగేశ్వరరావు, కోల మట్టయ్య, కుంట సైదులు, పండ్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 30 ప్రభాతవార్త*

సొంత గృహాలు లేని పేదలకు 120 గజాల స్థలంతోపాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. వ్య.కా.స ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ డిప్యూటి తహసిల్దార్ సుధారాణికి మంగళవారంవినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ మండలంలో కనీసం ఇంటి స్థలం లేని కొందరు, కట్టుకునే స్థోమత లేని మరికొంతమంది పేదలు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. పేదల ఇండ్ల దరఖాస్తులు స్వీకరించి నెల రోజులు అయినా సర్వే నిర్వహించి అర్హులని గుర్తించే ప్రక్రియ ఇంకా మొదలుకాలేదన్నారు. వెంటనే దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్



బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు దుగ్గి బ్రహ్మం, వ్య.కా.సంఘం మండల అధ్యక్షులు తంగెళ్ల గోపరాజు, నాయకులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వెంగల్‌రెడ్డి నారాయణరెడ్డి, వెల్లంశెట్టి వీరస్వామి, వీరయ్య, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన, ఆచరణ ద్వారానే కుష్టువ్యాధి నిర్మూలన

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 30 ప్రభాతవార్త*

అవగాహన, జాగ్రత్తలు ఆచరించడం ద్వారానే కుష్టువ్యాధిని నివారించవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ సన అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ్ లెప్రసీ అవగాహన ఉద్యమ ర్యాలీ నిర్వహించి అనంతరం మండలంలోని లింగగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సన మాట్లాడుతూ కుష్టువ్యాధి మైక్రో బ్యాక్టీరియా లెప్రెసీ ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి అని తెలిపారు. కుష్టువ్యాధి వంశపారంపర్యం కాదని, శాపం,పాపం అంతకన్నా కాదని విద్యార్థులకు చక్కగా వివరించారు. చర్మంపై ఎర్రని గోధుమరంగు స్పర్శలేని మచ్చలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందాలన్నారు. కుష్టువ్యాధి బహుళ ఔషధాల ద్వారా నయం చేయవచ్చని అలాగే



కుష్టువ్యాధితో వచ్చే అంగవైకల్యాన్ని సైతం నివారించవచ్చని తెలిపారు. కుష్టువ్యాధి పరీక్షలు, మందులు అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచితంగా అందిస్తారిని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ నూర్జహాన్ బేగం, సిహెచ్ .పద్మ,పెచ్ ఎం.శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, అలివేలు మంగ, ఆశా కార్యకర్తలు స్వరూప, ముబారక్‌లు పాల్గొన్నారు.

# వీగిన చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాసం

## డైరెక్టర్లందరు గైర్హాజర్

*నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాస్‌గౌడ్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. చిల్లేపల్లి సహకార సంఘంలో మొత్తం 13మంది డైరెక్టర్లు ఉండగా ఒక డైరెక్టర్ కొండా పిచ్చయ్య అనారోగ్యంతో మృతిచెందగా 12మంది డైరెక్టర్లు ఉన్నారు. వీరిలో 10మంది డైరెక్టర్లు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్‌పై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని ఈనెల 8న జిల్లా సహకార సంఘం అధికారి, జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా ఈనెల 12న జిల్లా సహకార సంఘం అధికారి నేడు ఈనెల 30న మంగళవారం ఉదయం 11గంటలకు అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్లందరికీ నోటీస్‌లు జారీచేశారు. జిల్లా సహకార సంఘం అధికారి శ్రీధర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు పద్మజ, రాజేశ్వరిలు సహకారసంఘంలో అవిశ్వాస సమావేశం 11 గంటలకు ఏర్పాటు చేయగా 12మంది డైరెక్టర్లుగైర్హాజర్ కావడంతో 11.30 గం.లవరకు అధికారులు వేచిచూసి అవిశ్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.







# మహాత్మాగాంధీకి ఘన నివాళి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ అమర్‌హై, మహాత్మా గాంధీ ఆశయాలు సాధిస్తాం అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీపార్క్ వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని మాట్లాడుతూ సత్యం, అహింస అనే రెండు సిద్ధాంతాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుడు మహాత్మాగాంధీ అన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి నరసింహారావు, పొలిశెట్టి లక్ష్మినరసింహారావు, మట్టయ్య, గుండా రమేష్, బచ్చు రామారావు, ఉప్పాల రమేష్, ఈగ కోటేశ్వరరావు, వంకాయల పద్మ, ఆరేటి లక్ష్మి, పేరూరి అశోక్, గెల్లి విద్యాసాగర్, చిల్లంచర్ల ఆనంద్, పారేపల్లి నర్సింహారావు, సత్యనారాయణ, చేపూరి అనంతరాములు, గణేష్, ఎం.చిరంజీవి, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత వర్ధంతి

*నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త*



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కేంద్ర ప్రాథమిక పాఠశాలలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, మాజీ రీజినల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షుడు ఊట్కూరి నటరాజ్, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, గుండా సత్యనారాయణ, చిత్రం విశ్వనాథ్, జిలకర రామస్వామి, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, పోతుగంటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు నర్సకుమారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాల్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి

*నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎ.అశోక్‌రెడ్డి, మున్సిపాల్టీ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్లేపల్లి సహకారసంఘంలో ధాన్యం కొనుగోలుపై విచారణ

**- 5గురు సభ్యులతో కమిటి ఏర్పాటు**
**- మూడు రోజులు విచారణ చేసి నివేదిక పంపాలి**
**- జిల్లా సహకార సంఘం అధికారి శ్రీధర్**

*నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి సహకారసంఘంలో గత 2020-21 సంవత స్రరంలో రైతుల నుండి ధాన్యం కొనుగోల ఎలో సహకారసంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్ తోపాటు సీఈవో నాగరాజులు అవినీతి అక్రమాల కు పాల్పడ్డారని కొంతమంది డైరెక్టర్లు, రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటరావు ను కలిసి ఫిర్యాదు చేశారని, ఈ ఫిర్యాదుపై ఒక కమిటిని వేసి విచారణ చేపడుతున్నట్లు జిల్లా సహకారసంఘం అధికారి ఎం.శ్రీధర్ తెలిపారు. మంగళవారం చిల్లే పల్లి సహకారసంఘంలో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. చిల్లేపల్లి సహకారసంఘం గతంలో ధాన్యం కొనుగోలు విషయంలో చైర మ్రన్, సీఈవో



రైస్ మిల్లర్లతో కలిసి కుమ్మకై ఇక్కడ రైతులతో సంబంధం లేకుండా మరొక చోటునుండి ధాన య్రం తెచ్చి ఇక్కడ రైతుల పేర్లుపెట్టి అమ్మారనే ఆరోపణ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వెంకటరెడ్డి నేతృత్వంలో 5గురు సభ్యులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటీలో స్థానిక మండల తహసిల్దార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండల వ్యవసాయ విస్తరణ ఆఫీసర్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, హుజూర్‌నగర్ కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌తో కమిటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటి మూడు రోజుల్లో దీనిపై విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించినట్లు తెలిపారు.

## పంచాయతీ పాలక మండలికి ఘన సన్మానం

*త్రిపురారం,30జనవరి,ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ పాలక మండలిని పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, పంచాయతీ సభ్యులను పూలమాలలు ,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తన పదవీకాలం పూర్తిగా నాకు సంతృప్తి నిచ్చిందని, అందరి సహకారంతో అవకాశం ఉన్నంతవరకు అభివృద్ధి చేశానని, పంచాయతీ అభివృద్ధికి తానెప్పుడూ తన ముందు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదయ్య, సిబ్బంది సత్తిరెడ్డి, గోవిందరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా మహ్మాత్మాగాంధీ వర్ధంతి:

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకునే ఈ వేడుకలలో మహాత్మాగాంధీని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మాధవిలత, ఉపాధిహామి సిబ్బంది కిరణ్,అశోక్, నవ్య, స్వప్న, రాణి, అలీ, పంచాయతీ ఆపరేటర్స్ కలకొండ శివ, ఎం.మణికంఠ, కట్ట మంజుల,తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తి అవుతున్నందున, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించడంతోపాటు, తక్షణం ఎన్నికలు జరిపించాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఆదేశం, అధికారుల వత్తిడితో నిధులు విడుదల చేస్తారని నమ్మకంతో, గ్రామాలలో సర్పంచ్‌ల డబ్బులు వడ్డీలకు అప్పులు తెచ్చి, గ్రామ పంచాయితీలల్లో రహదారులఉ, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్య నిర్వహనకు టాక్టర్లు, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు, కొత్త సిబ్బందిని నియమించి ఖర్చులు భరించారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిధుల విడుదలలో నిర్లక్ష్యం కారణంగా, తెచ్చిన అప్పులకు వడ్డీలు, అసలు చెల్లించలేక, రాష్ట్రంలో దాదాపు 28 మంది సర్పంచ్‌లు అత్యహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 14, 15, ఫైనాన్స్ నిధులను కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకుండా పక్కదారి పట్టించారని తెలిపారు. వారి పదవీకాలం పూర్తి అవుతున్నందన వెంటనే బకాయి బిల్లులు చెల్లించాలని కోరారు. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించవలసిన అవశ్యకత దృష్ట్యా, ప్రత్యేకాధికారుల పాలన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి

*నూతనకల్,30జనవరి,ప్రభాతవార్త:*



డిటిఎఫ్ నూతన క్యాలెండర్ , డైరీని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాద్యాయులు వృత్తి నిబద్దతతో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి సమసమాజ అభివృద్ధి కోసం చిన్నారులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పాఠశాలలోరాష్ట్ర ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు రేపాక లింగయ్య, బయ్య దేవేందర్, భిక్షం, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెన్‌పహాడ్,30జనవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన మామిడి సైదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు దొంగరి గోపి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,సోమవారం రాత్రి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా లింగాల గ్రామంలోని శివాలయంలో తన తాత గోపయ్య, ,తన తండ్రి రమణయ్య జ్ఞాపకార్థం గ్రామంలో ఏ ఆడపిల్ల పెళ్లి జరిగినా , ఏ కుటుంబం విషాదంలో ఉన్నా, ఆ కుటుంబాలకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఈ సహాయం గ్రామ కాంగ్రెస్ నాయకులు మజ్జిగపు నర్సి రెడ్డి చేతులమీదుగా మృతుని కుమారులు మామిడి చంద్రం,బ్రహ్మం, కృష్ణయ్యలకు అందించారు.కుటుంబాన్ని పరామర్శించినవారిలో మామిడి భిక్షం,మామిడి పాపయ్య,తదితరులు ఉన్నారు.




## నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో ఆధార్‌సేవలు పునః ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో ఆధార్‌సేవలు పునః ప్రారంభిస్తున్నట్లు పోస్ట్‌మాస్టర్ జి.వీరారెడ్డి మంగళవారం తెలిపారు. గతంలో పోస్టాఫీస్‌లో కొనసాగిన ఆధార్‌సేవలనుసాంకేతిక కారణాల వలన నిలిపివేసినట్లు సాంకేతిక సమస్య పరిష్కారమైనందున తిరిగి ఆధార్‌సేవలు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన ఆధార్‌కార్డు 5 సంవత్సరాల తర్వాత ఆధార్ నవీకరణ ఉచితమని, చిరునామా, పుట్టిన తేది, పేరు, లింగం, మొబైల్ నెంబర్, ఇమెయిల్ నెంబర్ అడ్రస్ మార్పుకోసం రూ.50లు రుసుము, ఫోటో, వేలిముద్రలు, ఐరిస్ మార్పుకోసం రూ.100లు రుసుము తీసుకొని ఆధార్ సేవలు పునఃప్రారంభిస్తున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

*నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిసు ్తందని మండల విద్యాధికారి ఛత్రునాయక్, పెంచికల్‌దిన్న సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి లింగయ ్యలు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని, స్కూల్ లైబ్రరీని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు సద్వినియోగం చేసుకొని డబ్బును ఆదా చేసుకోవచ్చని సూచించారు. పాఠశాలకు దాతలై న తక్కెలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్, మురికినూతల సైదులు, బుర్రి శేఖర్ సహకారంతో డిజిటల్ తరగతి గదిని ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వల్లంశెట్ల అప్పయ్య, వల్లంశెట్ల కోటేశ్వరరావు, మండల నోడల్ ఆఫీసర్ పి.సత్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివా సరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వరరావు, పిఏసిఎస్ డైరెక్టర్ అల్వాల శ్రీధర్, ఉపాధ్యాయులు డి.శ్యాంప్రసాద్, డి.వీర్య, ఎం.వెంకన్న, పాఠశాల ఎక్ స్ చైర్మన్ మేకల సావిత్రి, హైస్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఆశయాలను అమలు చేయాలి

**-తహసిల్దార్ పోలేని జ్యోతి**



*మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మహాత్మాగాంధీ వర్ధంతి కార్య క్రమాలలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ మహాత్మాగాంధీ పవిత్రఆశయాలను అమలుచేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధతో పనిచేయాలని అన్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మండలకేంద్రంలోగల వివిధ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉప తహ సిల్దార్ నాగేశ్వరరావు, గార్లపాటి వాసుదేవరావు, మంత్రిప్రగడ శశిధర్, రవీందర్, ప్రమోద్, ఇందిర, నర్సింహరావు, ఈసోబు, మార్క్, వెంకటేశ్వర్లు, గురు, కాశయ్య, వెంకటరామాపురం జాన్, మట్టయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్,జనవరి 30,ప్రభాతవార్త**

మండలాన్ని అన్నిరంగాల్లో సమగ్రంగా అభివృద్ధి పర్చడమే లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.మంగళవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పెద్దఎత్తున వివిధ అభివృద్ధి పథకాలను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున ఎమ్మెల్యే వీరేశానికి ఘనస్వాగతం పలికారు. తొలుత మండలంలోని ఇస్మాయిల్ పల్లిలో రూ.ఐదు లక్షల వ్యయంతో నిరి ్మంచనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంరతం ముత్యాలమ్మగూడెం, సవుళ్లగూడెం, పరడ, బొల్లేపల్లి, ఈదులూరు, పందెనపల్లి, మునుకుంట్ల, అయిటిపాముల, కట్టంగూర్ లలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా దాదాపు కోటిరూపాయలకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలానికి పెద్దఎత్తున నిధులను సమకూర్చి అన్నిరంగాలో ్ల అభివృద్ధిపర్చి అగ్రగామిగా నిల్చుతానన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ,



మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, గడుసు శంకర్రెడ్డి,గడుసు సుధీర్రెడ్డి,చెనగోని సతీష్, మిట్టపల్లి శివశంకర్,అయితగోని నారాయణ,సుంకరబోయిన వెంకన్న, పొలిశెట్టి వెంకటేశ్వర్లు,వల్లపు శ్రీనివాస్రెడ్డి,గుండు పరమేష్గౌడ్, చెరుకు యాదగిరి,ముత్యాల లింగయ్య,రెడ్డిపల్లి వీరస్వామి,ముక్కాముల శేఖర్, మర్రి రాజరత్నం,ఐతగోని నర్సింహ, గుండు శేఖర్గౌడ్, ఐతగోని సైదులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం మారినా, అధికారుల తీరు మారలేదు

....ఎస్ఎస్సిఎస్ డైరెక్టర్ భిక్షం

**చండూరు,30జనవరి,ప్రభాతవార్త:** ప్రభుత్వం మారినా , అధికారుల తీరు మారలేదని, గ్రామంలో ఇప్పటివరకు రైతు వేదిక హాల్లో కెసిఆర్ , కెటిఆర్ ఫోటోలు అలాగే ఉంచి వాడుకోవడం జరుగతోందని రైతు సహకార సేవా సంఘం డైరెక్టర్ కట్టా భిక్షం ఆరోపించారు. రైతువేదికలు,గ్రామ పంచాయతీలలో ,ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, స్థానిక మంత్రి, ఎమ్మెల్యేల ఫోటోలు పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు.అధికారులు ఇప్పటికైనా మేలుకుని వెంటనే ప్రతి కార్యాలయంలో వారి ఫోటోలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి : ఎమ్మెల్యే



**కట్టంగూర్,జనవరి 30,ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయిటిపాములలో గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో రూ.30లక్షల వ్యయంతో నిర్మించునున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాటా ్లడుతూ ఐదు సంవత్సరాలు పాటు ఎన్ని కష్టాలు వచ్చిన నాతో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని అన్నిహంగులతో విశాలంగా నిర్మించుకుందామని, అయిటి పాముల గ్రామ చెరువులోకి త్వరలో నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అయిటిపాముల నుంచి రసూగూడెం, రామచంద్రాపల్లె రోడ్డు ను నిర్మాణం చేపడుతానన్నారు. పానగల్ చెరువు నుండి అయిటిపాముల చెరువు వచ్చే కాలువను సిమెంట్ లైనింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో పార్లమెంటు, సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిచాలని,తప్పకుండా ఈ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచి బెజవాడ సరోజన సైదులు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఉపసర్పంచి ముత్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

**మోత్కూర్ ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయని మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభటిస్టిన్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఫిబ్రవరి 16న ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం జనరల్, వొకేషనల్ విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశంలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 19వ తేదీన పర్యావరణ విద్యపై ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని, 17వ తేదీన గతంలో ఇంటర్మీడియేట్ చదివి ఎథిక్స్ హ్యూమన్ వ్యాల్యూల్స్ పై పరీక్షకు హాజరుకాని, ఫెయిల్ అయిన విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

**నకిరేకల్,జనవరి 30,ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ నకిరేకల్ శాఖ వారి ఆధ్వర్యంలో మండలస్థాయి శ్రీ మద్భగవద్గీత శ్లోకాల పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఇ.విశ్వదిక్ (5వ తరగతి) మండల ప్రథమ బహుమతి, బి. శ్రీనిధి (4వ తరగతి) ద్వితీయ బహుమతి, ఎం. నిశిత (4వ తరగతి) తృతీయ బహుమతులు గెలుపొందారని న్యూవిజన్ పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్కుమార్ తెలియజేశారు.అలాగే 6వ తరగతికి చెందిన ఇ.సౌగంధిక, జి. దీక్షితలు కన్సోలేషన్ బహుమతులు మిగిలిన 11 మంది విద్యార్థులు ప్రశంశా పత్రాలు, షీల్డు సాధించారని ప్రిన్సిపల్ బి.అశోక్ కుమార్ తెలిపారు.ఐఐటి మరియు అనేక పోటీ పరీక్షలతోపాటు ఈ భగవద్గీత శ్లోకాల పోటీలలో కూడా



న్యూవిజన్ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని విశ్వహిందూ పరిషత్, నకిరేకల్ అధ్యక్షురాలు బి. సత్తవతి తెలియజేశారు.బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయం

**నాగారం ప్రభాతవార్త:**

రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయమని యూత్ కాంగ్రెస్ నాగారం మండల ఉపాధ్యక్షులు దాసరి లింగస్వామి యాదవ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ బీసీలకు రిజర్వేషన్ కల్పించడం విఫలమైందని అన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందని అన్నారు. రాజకీయంగా బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామని అన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**నాగారం ప్రభాతవార్త:**



బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెంకట్ రాములు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నాగారం మండలం ఈటూర్ సమీపంలోని బిక్కేరువాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఈటూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పట్టుకొని సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది అప్పర్ హోంగార్డ్ జానకి రాములు తదితరులు ఉన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్) ఇజ్రాయెల్ దేశంలో నిర్మాణ కార్మికులు, షట్టరింగ్ కార్పెంటర్లు, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్ మరియు ఐరన్ బెండింగ్ పనులలో ఉద్యోగ అవకాశాలు మరియు వేతన సమాచారం కొరకు 01-02-2024 న జిల్లా ఉపాధి కల్పన కార్యలయం, ప్రభుత్వ ఎగివ క్యాంపస్, మిర్యాలగూడ రోడ్డు, నల్గొండ నందు ఎన్రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీమతి ఔ. పద్మ తెలిపారు.పైన పేర్కొన్న ఉద్యోగ పాత్రల కోసం దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు తప్పనిసరిగా కనీసం ళీళీఅ ఉత్తీర్ణత మరియు కనీసం 3 సంవత్సరాల అనుభవం మరియు వయస్సు 21- 45 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు.

# జాగృతి పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**మోత్కూర్ ప్రభాతవార్త:**

జాగృతి పోలీస్ కళా బృందం వారిచే సైబర్ నేరాలు, గంజాయి అండ్ డ్రగ్స్, డయల్ 100, 1930లపై ప్రాథమికోన్నత పాఠశాల, కొండగడప విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు బీ.కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్యామల, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, హనుమంతు, రవీందర్ రెడ్డి, భవాని, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం






**మంత్రి కోమటిరెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం : ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్**

**వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు త్రాగునీటి సరఫరా పైన దృష్టి సారించాలి : బుర్రి శ్రీనివాస్‌రెడ్డి**

**నల్లగొండ అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** నల్లగొండ మున్సిపల్ సాధారణ సమావేశం వాడి, వేడిగా జరిగింది. ఉద్యోగులు కాంట్రాక్టర్లపై ఆధారపడకుండా బాధ్యతగా వ్యవహరించి ప్రతి అంశంపై ఉద్యోగులే స్పందించాలని పలువురు పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ విటిరోడ్, శివాజీనగర్ రోడ్లు విస్తరణ పనులు ప్రారంభించుకున్నామని పట్టణంలో గుంతలమయంగా ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. మంత్రి సహకారంతో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. రూ. 30లక్షలతో చేపల మార్కెట్ నిర్మాణం చేపడుతామని, యువత చదువుకోవడానికి మొబైల్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతం గురించి మర్చిపోయి ఉద్యోగులందరు బాధ్యతతో పనిచేయాలని వేసవిని వస్తున్నందున త్రాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. త్రాగు నీటి సరఫరా క్రమపద్ధతి ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా చేస్తే ఆపరేటర్లను సస్పెండ్ చేయాలని సూచించారు. 110 వాహనాలలో రోజుకొక వాహనం రిపేరు వస్తుందని చెబుతున్నారని కాంట్రాక్టర్ల కోసం రిపేర్లు వస్తున్నాయా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అభిమన్యు శ్రీనివాస్ మాట్లాడుతూ వాహణాలను కాంట్రాక్టర్ రిపేర్ చేయించడంలేదని, వారం, పది రోజులు మూలనపడితే చెత్త తరలింపు ఆగిపోతుందన్నారు. బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ గతంలో జరిగిన పొరపాట్లను సవరించడం అభినందనీయమని మున్సిపాలిటీ తీర్మాణం లేకుండా చేసిన పనులపై అవకాశం ఉంటే చర్యలు తీసుకోవాలని కోరారు. కోట్ల రూపాయల పనులు మున్సిపాలిటీ తీర్మాణం లేకుండా చేయడం సరికాదన్నారు. ప్లాస్టిక్, ఫ్లెక్సీలను నియంత్రించేందుకు అందరం కలిసి కఠిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కౌన్సిలర్ ఖయ్యూంబేగ్ మాట్లాడుతూ సావర్కర్ నగర్ ప్రాంతంలో త్రాగు నీరు సరఫరాలో లోపాలు ఉన్నాయని చెప్పినా సరి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రవి, అసిస్టెంట్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, ఏసిపి నాగిరెడ్డి, పాలకవర్గ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత



**ప్రభాతవార్త, సూర్యాపేట**

కేంద్ర హోంశాఖ నిర్ణయం మేరకు జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశానసారం అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు అధ్యక్షతన తన సిబ్బందితో కలిసి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదే విధంగా గాంధీజి వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎవో సురేష్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు రాజేష్, లక్ష్మీనారాయణ, ఆర్ఐలు నారాయణరాజు, నర్సింహ, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి కవిత ఇంటి వద్ద ఉద్రిక్తత



**కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మంగళవారం మాజీ ఎంపిపి ఇంటి ముందు అదే గ్రామానికి చెందిన నాయిబ్రాహ్మణులు ధర్నా నిర్వహించార. సర్వే నెంబర్ 452లో 1 ఎకరం 7 కుంటల భూమిని మాజీ ఎంపిపి చింత కవితరెడ్డి ఆక్రమించిందని ధర్నాకు దిగారు. గతంలో ప్రభుత్వాన్ని, అధికారాన్ని అడ్డు పెట్టుకుని తమ భూమిని ఆక్రమించిందని వారు ఆరోపించారు. మాజీ ఎంపిపి కవిత అనుచరులు, నాయిబ్రాహ్మణులు పరస్పరం ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. తమకు న్యాయం చేసే వరకు ఇక్కడి నుండి కదిలేదని టెంట్ వేసి ధర్నా చేశారు. ఇప్పటికే వివాదంలో ఉన్న స్థలం చుట్టూ ప్రహారీ నిర్మించి నిర్మాణం చేపట్టిన మాజీ ఎంపిపి, గత ప్రభుత్వంలో అధికారులను, ఎమ్మెల్యేను, పోలీసులను అడ్డుపెట్టుకుని తమను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వీకుల నుండి ఈ స్థలం తమ ఆధీనంలోనే ఉందని, ధరణిలో కూడా తమ పేరునే ఉందని, ఇప్పటికీ తమ పేరే రికార్డులలో వస్తుందని వారు తెలిపారు.

**సంఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు....**

గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత స్థలం వద్ద కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. వివాదంలో ఉన్న స్థలం వద్దకు చేరుకున్న తహసీల్దార్ సాయిగౌడ్ ఇరువురి వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించారు. అనంతరం సదరు ఆస్తిని సీజ్ చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లుగా రెవిన్యూ అధికారులు తెలియజేశారు. ధర్నా స్థలంలో ఏర్పాటు చేసిన టెంట్లను పోలీసులు తీసేయడంతో కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. భాదితులలో ఒకరు పురుగుల మందు సేవించడానికి ప్రయత్నించడంతో పోలీసులు నిలిపివేశారు. ఇరు వర్గాల దస్తావేజులను పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకోబడుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 30 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వంద లాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడ్డిపల్లి మోడల్ కళాశాల అద్యాపకులకు షోకాజ్ నోటీసులు

**గరిడేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త**

మండలంలోని గడ్డిపల్లి మోడల్ కళాశాలలో పనిచేస్తున్న ముగ్గురు అద్యాపకులకు మంగళవారం షోకాజ్ నోటీసు లు జారి చేసినట్లు మండల విద్యాధికారి చత్రునాయక్ తెలిపారు. కళాశాలలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముగ్గురికి ఈ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. రెండురోజుల క్రితం కళాశాల ప్రిన్స్‌పా ల్ సస్పెన్షన్ గురైన విషయం తెలిసిందే. ఈనోటిసులపై వెంటనే సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకోవటం జరగుతుందని సంబంధితి నోటిస్‌లో పేర్కొనటం జరిగింది.

# 14 మందికి జీవిత ఖైదీ

**మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో హత్య చేసిన వ్యక్తులకు జీవిత ఖైదీ**

**మోటకొండూర్, ప్రభాతవార్త:** మోటకొండూర్ మండలంలోని దిలావర్ పూర్‌లో 11 ఆగస్టు 2018న సీస యాదగిరి గౌడ్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన 14 మంది కలిసి సమూహికంగా మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో హత్య చేసినందున నేరం రుజువు కావడంతో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు జడ్జీ మాలతీ విజయ తీర్పుచెప్పుతూ జీవిత ఖైదు విధించినట్లు మోటకొండూర్ ఎస్ఐ తేజం రెడ్డి తెలిపారు. మోటకొండూర్ పీఎస్ పరిధిలో 14 మంది హత్య కేసులో జీవిత ఖైదు సీఆర్ నెం.44/2018 యు/ఎస్ 147, 148, 452, 302, ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ, మోటకొండూర్ పీఎస్ యొక్క ఎస్‌సీ నెంబర్ 243/2019, బుర్రి రాజేష్, చొప్పరి శ్రవణ్, సొప్పరి నరేష్, చొప్పరి సత్యనారాయణ, చొప్పరి అంజమ్మ, చెక్కా సత్యనారాయణ, దండు రవి, చొప్పరి శంకర్, చొప్పరి మహేందర్, చొప్పరి సందీప్, చెక్కా సత్తయ్య, మనగల్ల పుల్లయ్యలపై ఈ జీవిత ఖైదు పడింది.

## మెగాస్టార్ చిరంజీవిని సన్మానించిన మల్లగారి శ్రీనివాస్

**బీబీనగర్, జనవరి 30 ప్రభాతవార్త :** భారత గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషన్, పద్మశ్రీ అవార్డుల్లో టాలీవుడ్ దిగ్గజనటుడు, డాన్స్‌తో ఆంధ్ర రాష్ట్రాన్ని ఉర్రూతలూగించిన మెగాస్టార్ చిరంజీవికి దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం చిరంజీవిని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గూప్త ఘనంగా సత్కరించారు.

